ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 63 | మంగళవారం 2 డిసెంబర్ 2025 | పేజీలు - 10 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati




### గోదావరి పుష్కరాలకు ముందే

# పోలవరం పూర్తి

- సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసి చూపాం
- పెన్షన్ల పంపిణీ ఎపి లోనే ఎక్కువ
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పనిలో ఉన్నాం
- అమరావతిని పరుగులు పెట్టిస్తున్నాం
- మహిళలకు ఉచితబస్సు, సిలిండర్లు ఇస్తున్నాం
- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సిఎం చంద్రబాబు

**ఏలూరు, డిసెంబర్ 1 :**

సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పింఛన్లకు ఏపీ కంటే ఏ రాష్ట్రం కూడా ఎక్కువ ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. సోమవారం ఏలూరు జిల్లాలోని గోపీనాథపట్నంలో చంద్రబాబు పర్యటించారు. మహిళ నాగలక్ష్మికి పెన్షన్ అందజేశారు. నల్లమాడులో స్టాళ్లను సీఎం, మంత్రులు పరిశీలించారు. అనంతరం ప్రసంగించారు. తాను, తన మిత్రుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఒకే విధంగా ఆలోచిస్తామని సీఎం ఇచ్చిన 2లో

### ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ

# చర్చకు సిద్ధమే

- ఓటమిని కూడా అంగీకరించలేని విపక్షం
- సభా సమయాల్లో డ్రామాలు వద్దు....
- విపక్షాలకు ప్రధాని మోడీ చురకలు



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 1 :**

బీహార్ పరాజయాన్ని కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ప్రతిపక్ష కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు ఆయన సూచించారు. ఈ మేరకు ప్రతిపక్ష ఇండియా కూటమిపై నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా సోమవారం పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. 'సమావేశాలు సజావుగా ముందుకు సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలి. సభా సమయాల్లో డ్రామాలు వద్దు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి. దేశ ప్రగతి కోసం పార్లమెంటులో మంచి చర్చలు కొనసాగాలి. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదు. మేము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తాం. దేశాభివృద్ధి కోసం విపక్షాలు కూడా మాతో కలిసి రావాలి. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి' అని ప్రధాని పేర్కొన్నారు. బిహార్ ఓటమి నుంచి ఇంకా బయటకు రాలేదంటూ ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన సూచించారు. మీ బాధ్యతను మీరు నిర్వర్తించండంటూ ఆయా పార్టీలకు ప్రధాని హితవు పలికారు. (మిగతా 2లో)

# రెంటికీ చెడ్డ లీడర్లు

- వైసీపీని వీడిన మాజీలలో అయోమయం..
- సాయిరెడ్డి రాజకీయాల్లో రీ ఎంట్రీపై ఆసక్తి..
- తొలినుంచి టీడీపీలో ఆళ్లనానిపై వ్యతిరేకత..
- జనసేనలో ఆదరణ కరువైన బాలినేని..
- పాపం మోపిదేవి ఆశలన్నీ అడియాసలే..



**విజయవాడ, డిసెంబర్ 1 :**

పాపం 2024 ఎన్నికల అనంతరం వైసీపీ నుంచి టీడీపీలోకి, జనసేనలోకి చేరిన నాయకుల పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా మారిందన్న చందంగా వారి పరిస్థితి కొనసాగుతోందన్న చర్చలు రాజకీయ శ్రేణుల్లో కొనసాగుతున్నాయి. వైసీపీ ఓటమిపాలైన వెంటే వారు టీడీపీ తీర్థం పుచ్చుకోవడం వెనుక దాగివున్న ఆంతర్యం ఏమిటోగానీ ఉసరివెల్లుల్లా పార్టీలు మారే వారికి అలానే జరగాలని ప్రజలు కూడా అనుకుంటుండటం గమనార్హం. ప్రస్తుతం వైసీపీ నుంచి పార్టీ వీడిన మాజీ మంత్రులు చేరిన పార్టీల్లో ఒంటరి పోరాటం చేస్తున్నారు. దీంతో..వారి ముందున్న ఆప్షన్ల పైన కొత్త చర్చ మొదలైంది. కొద్ది రోజులుగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి తరువాత మాజీ మంత్రులతో సహా పలువురు నేతలు పార్టీ వీడారు. జగన్ వద్ద కీలక పదవుల్లో పని చేసిన వారు పార్టీకి గుడ్ బై చెప్పారు. విజయ సాయిరెడ్డి సహా మాజీ మంత్రులు ఈ లిస్టులో ఉన్నారు. సాయిరెడ్డి తాజాగా తాను తిరిగి రాజకీయంగా ఎంట్రీ ఇవ్వటం పైన చేసిన వ్యాఖ్యలు ఆసక్తి కరంగా మారాయి. సాయిరెడ్డి పొలిటికల్ రీ ఎంట్రీ ఖాయమనే చర్చ సాగుతోంది. ఇక.. జగన్ కు బంధువు.. వైసీపీలో కీలకంగా వ్యవహరించిన నేత బాలినేని జనసేనలో చేరారు. ఆ పార్టీ లో చేరి నెలలు అవుతున్నా... ఆయనకు తగిన గుర్తింపు దక్కటం లేదనే చర్చ సాగుతోంది. జనసేన మిత్రపక్షం టీడీపీ స్థానిక ఎమ్మెల్యేలు, నేతలు బాలినేనితో కలిసి పని (మిగతా 2లో)

### కారులో కుక్కతో పార్లమెంటుకు

అభ్యంతరం చెప్పిన బిజెపి ఎంపీలు 2లో



### దేశరాజధాని ఢిల్లీలోని కాలుష్యం

# బాంబుపేలుళ్లపై చర్చకు పట్టు

- విపక్షాల ఆందోళన వాయిదాల పర్వం..
- ప్రశ్నోత్తరాలను అడ్డుకున్న విపక్ష ఎంపీలు..
- రెండుసార్లు సభను వాయిదా వేసిన ఓం బిర్లా
- మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం..



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 1 :**

లోక్‌సభ సమావేశాలు వాయిదాల పర్వంతో మొదలయ్యాయి. శీతాకాల సమావేశాల తొలిరోజే వాయిదా పడింది. సోమవారం ఉదయం 12.00 గంటలకు మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు.. తమ పట్టు వీడలేదు. సర్, ఢిల్లీ బాంబు పేలుళ్ల, ఢిల్లీలో కాలుష్యం తదితర అంశాలపై చర్చ జరగాల్సిందేనంటూ వారంతా పట్టు పట్టారు. దీంతో మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలు ప్రారంభం కావడంతో.. రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసగించారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు జరుగుతుందంటూ స్పీకర్ ప్రకటించారు. కానీ ముందుగా తాము ప్రతిపాదించిన సమస్యలపై చర్చ జరగాలంటూ విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అన్ని అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నమని స్పీకర్ ఓం బిర్లా విపక్షాలకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రశ్నోత్తరాలకు సహకరించాలంటూ విపక్షాలకు ఆయన స్పష్టం చేశారు. కానీ విపక్ష సభ్యులు మాత్రం ముందుగా తాము ప్రతిపాదించిన (మిగతా 2లో)

### డిజిటల్ అరెస్ట్ స్కాంల పై

# దర్యాప్తుచేయండి

### సిబిఐకి సుప్రీం ఆదేశాలు



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 1 :**

డిజిటల్ అరెస్ట్‌లపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు సీరియస్ అయింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు ప్రారంభించాలని సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తునకు సీబీఐ ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బగ్చి నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును సుమోటోగా తీసుకుని విచారించింది. విచారణ సందర్భంగా సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది. దేశంలో డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. (మిగతా 2లో)

# రైతన్నల గుండెకోత

- అరటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి..
- రైతుల కోసం పదివేల కోట్లు వెచ్చించలేరా..
- రాయలసీమను వ్యవసాయ హబ్‌గా మార్చడం అంటే ఇదేనా
- అయ్యా.. అరటి రైతుల ఘోష మీకు వినపడంలేదా..
- అరటి గెలలతో అనంత కలెక్టరేట్ ముందు దర్నా
- అరటి రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్... శైలజానాథ్..




**అనంతపురము, డిసెంబర్ 1 :**

మా అరటిని కొనండి సామీ అంటూ వేడుకుంటున్న రైతన్నల గుండెకోత ఇది.. ప్రభుత్వం పట్టించుకోకపోతే వ్యవసాయం కనుమరుగవుతుందని మాజీ మంత్రి వైసీపీ నాయకులు శైలజానాథ్ పేర్కొన్నారు. సోమవారం. అనంతపురం జిల్లా కేంద్రంలో అరటి రైతన్నలు జెన్‌టీయు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. భారీ సంఖ్యలో రైతన్నలు హాజరై అరటి గెలలు ఎత్తుకుని ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి వైసీపీ నాయకులు శైలజానాథ్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం కొనసాగింది. ర్యాలీ అనంతరం ట్రాక్టర్లతో తెచ్చిన అరటి గెలలను కలెక్టర్ కార్యాలయం ముందు రోడ్డుపై వేసి రైతులు బైఠాయించి దర్నా నిర్వహించారు. అరటి పంటను ప్రభుత్వమే కొనుగోలుచేయాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా శైలజానాథ్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో (మిగతా 2లో)

# కరువును తరిమేస్తా

- పాలమూరు బిడ్డగా ఈ గడ్డను అభివృద్ధి చేస్తా
- బూర్గుల తరవాత నాకే అవకాశం ఇచ్చారు
- గత పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో తీవ్రనిర్లక్ష్యం
- సర్పంచ్‌లుగా మనవారినే గెలిపిస్తే మంచిది
- మక్తల్ సభలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 1 :**

పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్లపాటు గత బిఆర్ఎస్ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నేత కూడా అనుకోలేదని విమర్శించారు. అందుకే ఈసారి ఇక్కడి ప్రజలు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించారన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావొస్తుంది. రెండేళ్ల విజయోత్సవ సభను మక్తల్‌లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణారావు సీఎం అయ్యారు. ఆ తర్వాత 75 ఏళ్లలో ఎవరూ కాలేదు. ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ రాష్ట్ర సీఎంగా మీ ముందు నిలబడ్డారు. పాలమూరుకు ఏది కావాలన్నా చేసి మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. దశాబ్దాలుగా పాలమూరు జిల్లా కరవు, (మిగతా 2లో)

### ఎచ్చెర్ల మండల తీరానికి

# బంగ్లా బోటు



**శ్రీకాకుళం, డిసెంబర్ 1 :**

బంగ్లాదేశ్‌కు చెందిన 13 మంది మత్స్యకారులు చేపల వేట చేస్తూ సముద్రంలో దారి తప్పి శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం డి.మత్స్యలేశం తీరానికి చేరుకున్నారు. వారి బోటును గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆకలితో ఉన్న వారికి స్థానిక మత్స్యకారులు భోజనం పెట్టారు. మెరైన్ సిఐ ప్రసాదరావు, ఎచ్చెర్ల పోలీసులు, మత్స్యశాఖ అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని వీరిని కళింగపట్నం మెరైన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దిత్వా తుపాను నేపథ్యంలో సముద్రం అల్లకల్లోలంగా మారడంతో వీరు అదుపు తప్పి వచ్చారా? వేరే కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రాథమిక విచారణలో వారిని బంగ్లాదేశ్‌లోని బోలబార్సిల్ జిల్లా చర్‌కోలాచద్ (మిగతా 2లో)

# ఎల్లప్పుడూ చర్చకు సిద్ధమే

(మొదటి పేజి (తరువాయి)

పార్లమెంటులో బలమైన అంశాలతోపాటు ప్రశ్నలు లేవనెత్తండంటూ వారికి కీలక సూచన చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం అంటే ఈ రోజు నుంచి ప్రారంభమమ్యాయి. తమ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి అని వివరించారు. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని తాను ఆశిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.ఈ పార్లమెంట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని చట్టసభ సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. అవి తమ బాధ్యతను నిర్వర్తించాలి. బలమైన అంశాలను లేవనెత్తాలి అని మోదీ సూచించారు. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని ప్రధాని విపక్షాలకు చురకలంటించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈసారి పార్లమెంట్ సెషన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఈ సమావేశాలు ప్రారంభంకాగా, ఇవి ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతాయి. సెలవు రోజులు మినహా మొత్తం 15 రోజులపాటు ఈ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు ఆమోదం పొందనున్నాయి. ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్షాలను కేంద్రం కోరింది. ఆదివారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. పార్లమెంట్ సజావుగా సాగేందుకు సహకరించాలని, ఆటంకాలు సృష్టించ వద్దని విపక్షాలను కోరామన్నారు. దాదాపు గంటన్నర పాటు ఈ అఖిలపక్ష భేటీ జరిగింది. ఈ భేటీలో విపక్షాల డిమాండ్లు విన్నారేగానీ ఏమాత్రం స్పందించలేదని కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఉపనేత గౌరవ్ గొగోయ్ మండిపడ్డారు. అఖిల పక్ష సమావేశానికి కేంద్ర మంత్రులు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అర్జున్‌రామ్ మేఘవాల్, ఎల్.మురుగన్, అనుప్రియ పటేల్‌తోపాటు జైరామ్ రమేశ్ (కాంగ్రెస్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టీడీపీ), మిథున్‌రెడ్డి (వైసీపీ), సురేశ్‌రెడ్డి (బీఆర్ఎస్), బాలశౌరి (జనసేన) సహా 36 పార్టీల నుంచి దాదాపు 50మంది నేతలు పాల్గొన్నారు. కృష్ణా జలాల వినియోగం, కేటాయింపులపై పార్లమెంట్‌లో చర్చించాలని టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల అంశాన్ని పరిష్కరించాలని కేంద్రాన్ని కోరినట్లు బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్ తెలిపారు.

# రైతన్నల గుండె కోత



(మొదటి పేజి (తరువాయి)

రైతాంగం నిర్వీర్యంగా మారుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ పంటకు కూడా గిట్టుబాటు ధరలు లేవన్నారు. రైతన్నలు వేల ఎకరాల్లో అరటిని సాగుచేశారన్నారు. కిలో అరటి కనీసం రూ 5రూపాయలకు కూడా తీసుకునేవారు లేక పంట పొలాల్లోనే నాశనమవుతున్న దుస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పదేపదే యోగాలు, ఇతరులకు తక్కువ ధరలకు భూములు కట్టబట్టే వ్యర్థ కార్యక్రమాల నిర్వహణకు లక్షల కోట్లు అప్పులు చేస్తున్న చంద్రబాబు రైతన్నల వైపు కూడా చూడాలన్నారు. సిఎం, అధికారులు కేవలం మాటలతో రైతన్నలను మభ్యపెడుతున్నారన్నారు. రైతుల నుంచి అరటిని కొని ప్రభుత్వ హాస్టళ్లలోని పిల్లలకు ఇచ్చినా తింటారని తెలిపారు. రాష్ట్రంలో వున్నది వ్యవసాయం దండగ అనుకునే రైతు వ్యతిరేక ప్రభుత్వం అన్నారు. రైతన్నలకు గిట్టుబాటు ధరలు అందక కడుపుమంటతో అల్లాడుతుంటే సిఎం రూ 40వేల కోట్లతో వ్యవసాయ హబ్‌గా మారుస్తానని అబద్ధాలు చెబుతూ మోసం చేస్తున్నారన్నారు. మీ మోసపూరిత మాటలతో ఇంకెంత కాలం మభ్యపెడతారు చంద్రబాబూ అని ప్రశ్నించారు. రూ 2లక్షల కోట్లు తెచ్చిన మీరు రైతన్నల కోసం పదివేల కోట్లు ఖర్చుపెట్టలేరా బాబూ అన్నారు. ప్రస్తుతం 24టన్నుల అరటిని తీసుకొచ్చామని కలెక్టర్ ఆ అరటిని అమ్మి డబ్బులివ్వాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ పట్టించుకోకపోతే ఉచితంగా అధికారులకే అరటి గెలలను ఇచ్చి వెళ్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయం పట్ల ఎటువంటి ప్రణాళికలు లేవన్నారు. రైతన్నలు పండించే ప్రతి పంటకూ గిట్టుబాటు ధరలు లేవన్న విషయం సిఎంకి తెలిసి దొంగ నిద్రలో వున్నారన్నారు. రైతన్నల కడుపుమంటను అర్థం చేసుకుని రైతన్నలను ఆదుకోవాలన్నారు. జగన్ మోహన్‌రెడ్డి హయాంలో బూడిద గుమ్మడికాయలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతన్నలకు న్యాయం చేసిన విషయాన్ని గుర్తించాలన్నారు. డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ కేవలం మాటలేనని చేతలేవీ వుండదన్నారు. అయనకు గుర్తింపు తగ్గినప్పుడు మాత్రమే తెరపైకి వచ్చి మాట్లాడుతారన్నారు. అలాంటి నాయకుడి గురించి తక్కువ మాట్లాడుకోవడం మంచిదన్నారు. ధరల స్థిరీకరణ కచ్చితంగా చేస్తామని బాబు ఎన్నికల సమయంలో చెప్పారని ఇప్పుడు మాత్రం రైతులను మోసం చేస్తున్నారన్నారు. చెట్లల్లోనే అరటి మగ్గిపోతోందని కనీసం కిలో రెండు రూపాయలు కూడా పోకపోతే అప్పులు చేసి లక్షలు వెచ్చించిన రైతన్నల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేసారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ అవినీతిపై సిబిఐ విచారణ చేయించాలి

**విశాఖపట్నం, డిసెంబర్ 1 :**



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో అవినీతిపై సిబిఐ విచారణ చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. విశాఖపట్నం జగదాంబ జంక్షన్‌లో ఉన్న నండూరి ప్రసాదరావు భవనంలో సోమవారం స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం.జగ్గునాయుడు, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వికుమార్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 'కోక్ ఓవెన్' డిపార్టుమెంట్లో గత 35 సంవత్సరాలలో ఎన్నడూ వాడని నాసిరకం కోక్‌ను వాడుతున్నారన్నారు. దీనివల్ల నాణ్యతలేని స్టీల్ ఉత్పత్తి అవుతుందని, దీనిని కొనుగోలుదారులు తిరస్కరిస్తున్నారని తెలిపారు. ఈ చర్యల వల్ల విశాఖ స్టీల్ బ్రాండ్‌ను చెడిపోయే ప్రమాదముందన్నారు. నేరుగా విదేశాల నుంచి దిగుమతిచేసే కోకింగ్ కోల్ బదులు మార్కెట్లోని నాసిరకం కోక్‌ను కమీషన్ల కోసం కొంటున్నారన్నారు. గతంలో నాసిరకం ఇనుపఖనిజం వాడడంపై సిబిఐకి సిఐటియు ఫిర్యాదు చేసిందన్నారు. జగ్గయ్యపేటలోని విశాఖస్టీల్ ఎ÷–లాంట్‌కు స్వంత గనుల నుంచి వచ్చే సున్నపురాయి (లైమ్ స్టోన్) సరఫరా లేకపోవడంతో రెండురోజులు అతిముఖ్యమైన స్టీల్ మెల్టింగ్ షాప్ (ఎస్ఎంఎస్)లో ఉత్పత్తి ఆగిపోయిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మార్కెట్లో ఉన్న మంచిపేరును దెబ్బతీయడానికే సిఎండి, కేంద్ర ప్రభుత్వం కావాలని ఇటువంటి తప్పుడు పద్ధతులకు దిగజారారని విమర్శించారు. 2024 నుంచి మిల్స్ డిపార్టుమెంట్లోని క్వాలిటీ ఇన్స్పెక్షన్‌ను ఎత్తివేశారన్నారు. విశాఖ స్టీల్‌ను దెబ్బతీయాలని, నష్టాల్లోకి నెట్టాలని చేస్తున్న తప్పుడు చర్య ఇది అన్నారు. స్టీల్ ప్లాంట్‌లో ఎప్పుడూ 45 రోజులకు సరిపడ ముడి ఖనిజాలు నిలవ ఉండాలన్నారు. కనీసం మూడు రోజులకు సరిపడ ముడిసరుకు నిల్వలు నేడు ఉండడం లేదన్నారు. విశాఖ స్టీల్ ఎ÷–లాంట్‌కు 2025 ఏప్రిల్ రూ.74 కోట్లు, మే నెలలో రూ.52 కోట్లు లాభాలు వచ్చాయన్నారు. అప్పటి వరకు రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లే నడిచాయన్నారు. 2025 జనవరి నుంచి జూన్ వరకు లాభాలు వచ్చాయన్నారు. 2025 జూన్ నుంచి మూడవ బ్లాస్ట్ ఫర్నేస్ ఉత్పత్తి ప్రారంభించిందన్నారు. 2025 జూలైలో రూ.121 కోట్లు, ఆగష్టులో రూ.157 కోట్లు నష్టాలు తెచ్చాయని, దీనికి బాధ్యులు ఎవరనే దానిపై సిబిఐతో విచారించాలని నర్సింగరావు డిమాండ్ చేశారు.

# పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి



(మొదటి పేజి (తరువాయి)

హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని చెప్పారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే.. అవి అసాధ్యమన్నారు. వాటిని సక్సెస్ చేశాం. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ.1.65లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు. ఒకప్పుడు ఒక నెల పింఛను తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు. ఇప్పుడు 2,3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని వివరించారు. మహిళలకు స్త్రీశక్తి ద్వారా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. రైతాంగం ఆదాయం మెరుగవ్వడం కోసం పంచసూత్రాలు అమలు చేస్తున్నాం. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం. పోలవరం కుడి కాలువ ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు ఇస్తాం. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతు సేవా కేంద్రాల ద్వారా ఏయే పంటలు వేయాలి? ఏ మందులు వాడాలి? నీటి సంరక్షణ తదితర వివరాలు తెలియజేస్తాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట అమలు చేసి చూపుతున్నాం అన్నారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నాం. మహిళలను ప్రోత్సహిస్తున్నాం. రాయితీలు ఇస్తాం. ప్రతి జిల్లాల్లో పరిశ్రమలు రావాలి.. కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలి. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తాం. కొల్లేరు సరస్సు సమస్య.. ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. దానికి పరిష్కారం చూపుతాం. 2027 గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం అని పునరుద్ఘాటించారు. అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2028 నాటికి మొదట దశ పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే ఇదొక సుందర రాజధాని అవుతుంది. రోడ్ల విషయంలో సమస్యలున్నాయి. జనవరిలోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నా. పవన్ కల్యాణ్ ఒక మాట పదేపదే చెబుతుంటారు. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని అంటుంటారని చంద్రబాబు తెలిపారు. తమ ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వందమందిలో పదమూడు మందికి పెన్షన్లు ఇస్తున్నామని.. వారిలో 59శాతం మంది మహిళలే ఉన్నారని వివరించారు. తమ ప్రభుత్వానికి కష్టాలు, అప్పులు ఉన్నాయని, ఆదాయం లేదని.. అయినా ఒకేసారి రూ.4వేలకు పింఛన్లు పెంచామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం ముక్కుతూ, మూలుగుతూ రూ. 250ల చొప్పున పెంచిందని విమర్శించారు. జనాభాను పెంచాల్సిన అవసరం ఉందని.. లేకపోతే మిషన్లతో పనిచేయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.గత వైసీపీ ప్రభుత్వం రైతులకు రూ.1650 కోట్లు బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. ఆ బకాయిలను తీర్చడమే కాదని, ఇప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా నాలుగు గంటల్లో పైసలు ఇస్తున్నామని వివరించారు. 25 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకున్నారని గుర్తుచేశారు. ఇప్పటి వరకు రూ.550 కోట్లు ఉచిత బస్సు పథకానికి ఖర్చు చేశామని వెల్లడించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. ఇదిలావుంటే ఏలూరు కలెక్టర్ పనితీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వయంగా తానే గ్రామసభ నిర్వహిస్తున్నానని చెప్పుకొచ్చారు. ప్రజాసమస్యలపై సిబ్బంది కనీస అవగాహన లేకుండా గ్రామసభకు ఎలా వచ్చారని కలెక్టర్ వెట్రి సెల్వినీ సీఎం ప్రశ్నించారు. ఒక గ్రామంలో ఎన్ని టాయిలెట్స్, ఎన్ని ఇళ్లు ఉన్నాయనే కనీస అవగాహన లేకుండా గ్రామసభకు ఎలా వచ్చారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం మొక్కుబడిగా గ్రామసభలు నిర్వహించడం లేదని మండిపడ్డారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల ఆదాయం పెరిగే విధంగా అధికారులు ఆలోచించాలని సూచించారు. అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సిఎంకు పలువురు స్వాగతం పలికారు.

# కరువును తరిమేస్తా...




(మొదటి పేజి (తరువాయి)

వలసలకు మాత్రమే పేరు పొందింది. ఇక్కడి నుంచి ఎంపీగా చేసిన మాజీ సీఎం కెసిఆర్ కూడా ఈ జిల్లాకు ఏం చేయలేదు. ప్రాజెక్టులను పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. ఈసారి పాలమూరు బిడ్డను ప్రజలు గెలిపించి అధికారం కట్టబెట్టారని సీఎం రేవంత్ అన్నారు. కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ఆ అప్పులు తీరుస్తూనే.. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించొద్దు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవాళ్లను గెలిపిస్తే.. గ్రామం అభివృద్ధి చెందదు. మంత్రుల వద్దకు వెళ్లి గ్రామానికి నిధులు అడిగే నేతలను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి. ఈసారి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించాం. పదేళ్లు నిర్లక్ష్యానికి గురైన నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాం. ఈ ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకున్నారు. రైతులు నష్టపోవద్దని ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇచ్చేందుకు ముందుకొచ్చాం. పాలమూరు జిల్లాలో కృష్ణానది పారుతున్నా.. ఇక్కడి నేలకు నీళ్లు అందలేదు. మాయగాళ్ల మాటలు విని.. ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను అడ్డుకోవద్దు. ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌లను ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నాం అని సిఎం రేవంత్ అన్నారు. మక్తల్ పర్యటనలో భాగంగా రూ.200 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల సముదాయ భవనాలు, మక్తల్- నారాయణపేట మధ్య నాలుగు లైన్ల రోడ్డు, మక్తల్‌లో క్రీడాభవనం తదితర అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వనపర్తి జిల్లా ఆత్మకూరులో పర్యటించారు. రూ.151.92 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జూరాల దిగువన హైలెవల్ వంతెన నిర్మాణం, ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణం వంటివి ఇందులో ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో, ప్రత్యేక తెలంగాణ సిద్ధించిన తర్వాతకూడా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పట్టించుకోలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో జిల్లాకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే.. ఆటోడ్రైవర్లను మాజీ మంత్రి కేటీఆర్ అండ్ కో రెచ్చగొట్టి తమ మీదకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు సీఎం. తమ ప్రభుత్వంలో పేదలకు కూడా సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తుచేశారు. మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి పాలమూరును ఆదర్శంగా మారుస్తామని వివరించారు. ఎన్ని నిధులు కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధమని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వంలో ఇరిగేషన్‌తో పాటు ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతి పేద బిడ్డకు చదువు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూళ్లు ప్రారంభించామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పటిదాకా మక్తల్ నారాయణపేట కొడంగల్‌కు సాగునీరు ఇవ్వాలని ఎవ్వరికీ అనిపించలేదు. కానీ 12 మందిని మీరు ఆశీర్వదించి పంపిస్తే నాకు ఇక్కడి ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చింది. మన కష్టాలను తీర్చేందుకు ఎవ్వరూ బాధ్యత తీసుకోలేదు. కానీ మీ సోదరుడిగా.. మీతో పాటు పెరిగిన బిడ్డగా సీఎంగా వచ్చాను. పాలమూరు గడ్డ ప్రేమిస్తే ప్రాణం ఇస్తుంది. కానీ మోసగిస్తే పాతాళానికి తొక్కింది.. ఇది కేసీఆర్ విషయంలో జరిగింది. గతంలో కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించి.. సీఎంగా చేస్తే.. మన జిల్లాలో ఎలాంటి ప్రాజెక్టు పూర్తి చేయలేదు. రూ.12 కోట్లు కేటాయించి సంగంబండ రిజర్వాయర్ పూర్తి చేయలేదు. అందుకే ఎవరికో పెద్దరికం ఇవ్వొద్దని.. మన బిడ్డ సీఎంగా ఉండాలని మీరు కోరుకున్నారు. మంత్రి మండలి సహకారంతో.. ఇక్కడ అన్ని ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తున్నాం.. గతంలో జీవో నెంబరు- 69 ద్వారా వచ్చిన నారాయణపేట - కొడంగల్ ప్రాజెక్టును పక్కన పెట్టారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తున్నాం. ఇప్పటికీ కొంతమంది అడ్డంకులు పెట్టారు.. కానీ మా మంత్రి వాకిటి శ్రీహరి రైతులతో మాట్లాడి.. ఎకరానికి రూ.20 లక్షల పరిహారంతో 95 శాతం మంది రైతులు భూములు ఇవ్వడానికి ఒప్పుకోవడంతో పనులు ప్రారంభించాం. ఇది నా జీవితంలో చాలా సంతోషకరమైన విషయం. రెండు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తాం.. ఈ ప్రాజెక్టుకు ఎవరైనా అడ్డుపడితే ఊరుకోం' అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

# రెంటికీ చెడ్డ లీడర్లు

(మొదటి పేజి (తరువాయి)

చేయటానికి సుముఖంగా లేరు. అదే సమయంలో బాలినేనికి ఎలాంటి పదవి.. బాధ్యతలు అప్పగించలేదు. దీంతో, తన వర్గాన్ని కాపాడు కోవటానికి బాలినేని ప్రయత్నం చేస్తున్నారు.

ఇక, కాపు వర్గం నుంచి డిప్యూటీ సీఎంగా పని చేసిన ఆళ్ల నాని పరిస్థితి ఇదే విధంగా ఉందని చర్చ జరుగుతోంది. ఆళ్లనాని తెలుగుదేశం పార్టీలో చేరి నెలలు గడుస్తున్నాయి. నాని చేరికను తొలి నుం చి టీడీపీ ఏలూరు నేతలు వ్యతిరేకిస్తున్నారు. అయినా, పార్టీలో చేరారు. టీడీపీ శ్రేణులు మాత్రం నాని తమ నేతగా అంగీకరించటం లేదు. పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానం లేదు. ఇంత దానికి పార్టీ మారటం ఎందుకని అనుచరుల నుంచి ప్రశ్నలు మొదలయ్యాయి. టీడీపీ కార్యాలయం వద్దకు నాని వెళ్లలేని పరిస్థితి. జగన్ ఇచ్చిన ప్రాధాన్యతను మర్చిపోయి.. పార్టీ ఓడగానే టీడీపీలోకి వెళ్లిన నానికి ఇప్పుడు భవిష్యత్ అంతు చిక్కటం లేదు. కేడర్ నుంచి సరైన నిర్ణయం తీసుకోవాలనే ఒత్తిడి పెరుగుతోంది. అదే విధంగా ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన మోపిదేవి పరిస్థితి ఉందని పార్టీలో చర్చ జరుగుతోంది.మోపిదేవి వెంకటరమణ 2019 ఎన్నికల్లో ఓడినా.. ఎమ్మెల్సీ చేసి మంత్రిగా జగన్ అవకాశం కల్పించారు. ఆ తరువాత రాజ్యసభకు పంపారు. అయితే, 2024 ఎన్నికల్లో పార్టీ ఓడిన తరువాత రాజ్యసభతో పాటుగా వైసీపీకి రాజీనామా చేసిన మోపిదేవి టీడీపీలో చేరారు. ఇప్పటి వరకు ఆయన కు ఎలాంటి పదవి దక్కలేదు. టీడీపీ కార్యక్రమాల్లోనూ కనిపించటం లేదు. అదే విధంగా..వైసీపీ నుంచి కూటమి పార్టీల్లోకి ఎన్నికల ముందు వెళ్లిన వారి పరిస్థితి బాగానే ఉంది. కొందరు మంత్రు లు అయ్యారు. ఈ మాజీ మంత్రులు మాత్రం ఒంటరి పోరాటం చేస్తున్నారు. ఆ పార్టీల్లోకి వెళ్లిన తరువాత వెనక్కు రాలేక.. ఆ పార్టీ శ్రేణుల నుంచి మద్దతు లేక డైలమాలో పడ్డారు. అయితే, వీరు ఎన్నికల నాటికి తిరిగి వైసీపీలోకి వస్తారనే చర్చ నియోజకవర్గాల్లో వినిపిస్తోంది. అయితే.. వైసీపీ నేతలు మాత్రం వారికి తిరిగి రీ ఎంట్రీకి అవకాశం ఉండదని తేల్చి చెబుతున్నారు. దీంతో.. వీరి విషయంలో రానున్న రోజుల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# బాంబుపేలుళ్లపై చర్చకు పట్టు

(మొదటి పేజి (తరువాయి)

అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో విపక్ష ఎంపీల తీరుతో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం చెందారు. ఈ సభను మధ్యాహ్నం 12.00 గంటకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమయంలో సైతం విపక్ష ఎంపీ తీరు అదే విధంగా ఉండడంతో.. తిరిగి సభను మధ్యాహ్నం 2.00 గంటలకు మరోసారి స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి బాధ నుంచి ప్రతిపక్షాలు బయటకు రాలేదంటూ ప్రధాని మోదీ చేసి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. పార్లమెంట్‌లో ప్రజాసమస్యలు లేవనెత్తడం డ్రామా కాదని ఆమె పేర్కొన్నారు. విమర్శకుల నోరు మూయిస్తున్నారంటూ కేంద్రంపై ప్రియాంకాగాంధీ మండిపడ్డారు.

# దర్యాప్తు చేయండి

(మొదటి పేజి (తరువాయి)

కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రభుత్వ అధికారులమంటూ జనాలను భయపెట్టి డబ్బులు దోచేస్తున్నారు. 2025లో డిజిటల్ అరెస్ట్ కేసుల సంఖ్య బాగా పెరిగిపోయింది. పెద్ద పెద్ద చదువులు చదివిన వాళ్లు, సెలెబ్రిటీలు సైతం డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల బారిన పడుతున్నారు. లక్షలు, కోట్ల రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దృష్టి సారించింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలకు అల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టురట్ట యింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో జనాలను మోసం చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. సీబీఐ, ఈడీ అధికారులమంటూ కేటుగాళ్లు 48 లక్షల రూపాయలు కాజేశారు. పోలీసులు నిందితుల నుండి 32 లక్షల రూపాయల నగదు 25 ఏటీఎమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

# ఎచ్చెర్ల తీరానికి బంగ్లా బోటు

(మొదటి పేజి (తరువాయి)

గ్రామానికి చెందిన సయివ్, జహంగీర్, సభీర్, కోకన్, మఖ్‌సూద్, మాలిక్, మహ్మద్ ఫరూఖ్, మాక్‌సుద్, నాసిర్, హెలెల్, ఫరూఖ్, అలామ్, సమెన్‌గా గుర్తించారు. వీరు నవంబరు పదో తేదీన చేపల వేటకు వెళ్లి తప్పిపోయినట్లు గుర్తించారు. సముద్రంలో బోటు దారి తప్పి, 20 రోజుల తర్వాత డి.మత్స్యలేశం సముద్ర తీరానికి చేరుకున్నారు. దీనిపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# కారులో కుక్కతో పార్లమెంటుకు వెళ్లిన రేణుకా చౌదరి

## అభ్యంతరం చెప్పిన బిజెపి ఎంపీలు



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 1 :**

పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలిరోజైన సోమవారంనాడు ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ ఎంపీ రేణుకాచౌదరి కారులో ఒక కుక్కను పార్లమెంటు ప్రాంగణానికి తీసుకువచ్చారు. ఇది గమనించిన భద్రతాసిబ్బంది ఆ కుక్కను తిరిగి ఆమె నివాసానికి పంపేశారు. దీనిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. ఇది ఎంపీలకు ఇచ్చిన ప్రత్యేక అధికారాలను దుర్వినియోగం చేయడమమే అవుతుందని విమర్శించింది. అయితే దీనిపై రేణుకా చౌదరి ఘాటుగా స్పందించారు. 'ఒక మూగజీవి కారులో ఉంటే వారికి ఎందుకు అంత ఇబ్బంది? దీనిపై ఏదైనా చట్టం ఉందా? నేను వస్తుండగా దారిలో ఒక స్కూటరు, కారు ఢీకొన్నాయి. చిన్న కుక్క రోడ్డుపై తిరుగుతోంది. దానికి దెబ్బతగిలి ఉంటుందని అనిపించి దానిని కారులో ఎక్కించుకున్నాను. నేరుగా పార్లమెంటుకు వచ్చాను. వెంటనే దాన్ని వెనక్కి పంపించేశాను. కారు వదిలిపెట్టినట్టే కుక్క విషయంలోనూ చేశాను. దీనిపై చర్చించేదేముంది? కుక్కపిల్ల ఎవరినీ కరవదు. నిజంగా కాట్లు పడిన వారు పార్లమెంటులో కూర్చున్నారు. వాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. మేము మూగజీవాలను ప్రేమిస్తాం. పార్లమెంటులో కూర్చుని ప్రతిరోజూ మాపై విరుచుకుపడే వాళ్ల గురించి మేము మాట్లాడదలచు కోలేదని అన్నారు. రేణుకాచౌదరి చర్యను బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ తప్పుపట్టారు. పెంపుడు జంతువులను పార్లమెంటుకు తీసుకురావడం ఎంపీలకు ఇచ్చిన ప్రత్యేక హక్కులను దుర్వినియోగం చేయడమే అవుతుందన్నారు. జవాబుదారీతనం అనేది తప్పనిసరిగా ఉండాల్సిందేనని పేర్కొన్నారు.

## బండమీదపల్లి భజన మందిరంలో గీతా జయంతి

**ఆత్మకూరు డిసెంబర్ 1:**
రాప్తాడు మండలం బండమీద పల్లి గ్రామంలో భజన మందిరంలో గీతా జయంతి వైభవంగా నిర్వహించారు. అవధూత నర్సిరెడ్డి, వెంకటార్యుల శిష్యులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా. సోమవారం సంపూర్ణ భగవద్గీతను ఉపన్యాసకులు అర్థ వివరణతో పాటు వివరించారు. మార్గశిర మాసం అంటే శ్రీకృష్ణునకు చాలా ఇష్టమైనదని ధర్మ రక్షణార్థమై కురుక్షేత్ర యుద్ధం జరిగిందని, నకాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖానిచ అంటూ యుద్ధ విముకుడై శోకిస్తున్న అర్జునుని కర్తవ్యోణ్ముఖుని చేసి ధర్మాన్ని రక్షించడానికి శ్రీకృష్ణుడు గీతోపదేశం చేశాడని వక్తలు పేర్కొన్నారు. గీతోపదేశం విన్న తర్వాత అర్జునుడు క్షత్రియ ధర్మం పాటించి యుద్ధంలో విజయం సాధించాడని తెలిపారు. భగవద్గీతను నిరంతరం అధ్యయనం చేసిన వారికి విన్నవారికి తాను తోడుగా ఉంటానని శ్రీకృష్ణ పరమాత్మ పేర్కొన్నాడు. ప్రపంచంలో చాలా దేశాల వాళ్ళు తమ భాష లోకి భగవద్గీతను అనువదించుకుని తరిస్తున్నారని మనం కూడా ప్రతి ఇంటా భగవద్గీతను పూజిస్తూ అధ్యయనం చేసి భగవంతుని కృపకు పాత్రులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కోటి ఆదినారాయణ రెడ్డి, రేనాటి నాగేశ్వరరెడ్డి, శంకరప్ప, పూజారి దాసిరెడ్డి, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


బండమీదపల్లిలో భగవద్గీత పారాయణం చేస్తున్న ఉపన్యాసకులు

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
### పింఛన్లు పంపిణీ.. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, డిసెంబర్ 1:**
పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని భగత్ సింగ్ నగర్ 30వ వార్డు నందు సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి పాల్గొని, పింఛన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు, వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులకు పెరిగిన ఫించన్ మొత్తాలు వారి జీవితాలకు ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, పింఛన్ల మొత్తాన్ని పెంచడమే కాకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో పింఛన్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో ఏ ఒక్క అర్హుడికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందకుండా పోరాదని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ శివరామకృష్ణ, వార్డు కౌన్సిలర్ మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ఫించన్ అందజేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## హెచ్ఐవి నిర్మూలనకు కృషి
### ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ర్యాలీ..

**పామిడి, డిసెంబర్ 1:**
హెచ్ఐవి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనావుందని ఎన్ఎస్ఎస్ పిఓ అక్కులన్న పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్బంగా ఎన్ఎస్ఎస్ పిఓ అక్కులన్న మాట్లాడుతూ నిశబ్దాన్ని ఛేదిద్దాం.. హెచ్ఐవిపై చర్చిస్తూ వ్యాధి నిర్ములనకు మనందరం బాద్యతగా ముందుకు సాగుదామని తెలిపారు. యువతా మేలుకో.. హెచ్ఐవి గురించి తెలుసుకో.. వ్యాధిగ్రస్తులను ఆదరిద్దాం.. ఎయిడ్స ని దూరం పెడుదాం అంటూ నినాదాలతో హెూరెత్తించారు. ఈకార్యక్రమంలో అద్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

## ప్రజాసంక్షేమం అభివృద్ధే వైసీపీ లక్ష్యం
### గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం .. వైసీపీ రూరల్ వైస్ కన్వీనర్ నీలూరు హరినాథ్ రెడ్డి ..

**పామిడి,డిసెంబర్ 1:**
ప్రజాసంక్షేమం అబివృద్దే వైసీపీ లక్ష్యమని ఆపార్టీ రూరల్ వైస్ కన్వీనర్ నీలూరు హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రామరాజుపల్లి, ఎదురూరు, నీలూరు, గజరాంపల్లి గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరశిస్తూ ఆపార్టీ శ్రేణులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా రూరల్ వైస్ కన్వీనర్ నీలూరు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.వేల కోట్లను వెచ్చించి మెడికల్ కళాశాలల నిర్మానాలను ప్రారంభించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. కూటమి పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. వ్యవస్థలను అడ్డు పెట్టుకుని పాలకులు వైసీపీ నాయకులను వేధిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి రూ.కోట్లను దండుకోవాలని చూస్తున్నారని వీరి దుశ్చర్యలను అడ్డుకునేందుకు వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో అనుంపల్లి, రామరాజుపల్లి సర్పంచులు నారాయణస్వామి, ముత్యాల రెడ్డి, నాయకులు ఆదినారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, అచ్చన్న, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు


ఆవులెన్నలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛను అందిస్తున్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి.
నరసాపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛను అందిస్తున్న టీడీపీ మండల కన్వీనర్ ప్రసాద్

## లబ్ధిదారుల కుటుంబాలకు భరోసా
# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం

### ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ.. 92. 15 శాతం పంపిణీ.. టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున..

**బెళుగుప్ప, డిసెంబర్ 1:**
పింఛన్ల లబ్ధిదారుల కుటుంబాలకు భరోసా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం అని టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు.సోమవారం బెళుగుప్ప మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సంబంధిత అధికారులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు.బెళుగుప్ప లో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య,మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, ఇతర నాయకులు, నరసాపురం గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్, ఆ గ్రామ నాయకులు, ఆవులెన్న గ్రామంలో సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, దుద్దేకుంటలో మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, స్థానిక నాయకులు, అధికారులతో కలసి సోమవారం ఉదయమే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లను అందజేశారు.కాలువపల్లి లో టీడీపీ నాయకులు నాగరాజు తో కలిసి పింఛన్ లబ్ధిదారులకు ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఇంచార్జ్ ఈఓఆర్డి గోపాల్ అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ పింఛన్లు తీసుకునే వారి జీవితానికి, ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఎంతో భరోసా ఇస్తుందన్నారు.
కొంతమంది ఇళ్లల్లో పింఛన్ వస్తుందన్న కారణంతో వృద్ధులను కుటుంబ సభ్యులు బాగా చూసుకుంటున్నారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు వందేళ్లు చల్లగా ఉండాలంటూ పింఛన్ల లబ్ధిదారులు ఆశీర్వదిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అందించడం తో పాటు పింఛన్లను టెన్షన్ గా 1 వ తేదీ ఉదయమే లబ్ధిదారులకు అందుతుందన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో బెళుగుప్ప తో పాటు, వివిధ గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేస్తున్నారు. ఇంకా మూడున్నర ఏళ్ల కాలంలో మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలకు తెలియజేస్తున్నారు. ఉత్సాహంగా నాయకులు, సంబంధిత అధికారులు ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను అందజేస్తున్నామన్నారు.
అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మండల వ్యాప్తంగా 5665 మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారులు ఉండగా మధ్యాహ్నం 3గంటలకే 5211 మంది లబ్ధిదారులకు పింఛన్లను అందించి 92.15 శాతం నమోదయినట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు.


బెళుగుప్పలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందజేస్తున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున


బెళుగుప్పలో వీల్‌చైర్‌తో కలిసి లబ్ధిదారుడు అమీర్‌కు పింఛన్ అందిస్తున్న మాజీ ఎంపీటీసీ కంచరాముడు. కాలువపల్లిలో టీడీపీ నాయకులు నాగరాజుతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ను ఉదయమే అందిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఇన్చార్జి ఈఓఆర్డి గోపాల్

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీ

**తాడిపత్రి, డిసెంబర్ 1:**
ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా దిశ అనంతపురము ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంధ సంస్థ వారి ఆధ్వర్యంలో హెచ్ఆర్ జిఎస్ ల సహకారంతో హెచ్ఐవి/ఎయిడ్స్ పై ర్యాలీ నిర్వహించారు. తాడిపత్రి జూనియర్ కాలేజీ నుండి ర్యాలీని ప్రారంభించి, సీబీ రోడ్ మీదుగా అశోక్ పిల్లర్ సర్కిల్ చేరుకొని, మానవహారంగా నిలిచి, ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం అనేది హెచ్ఐవి మరియు ఎయిడ్స్ కు వ్యతిరేకంగా పోరాటంలో ప్రజలను ఏకం చేయడానికి ఒక ప్రపంచ ఉద్యమం అని తెలిపారు. 1988 నుండి, హెచ్ఐవి కళంకానికి వ్యతిరేకంగా బలంగా సంఘీభావాన్ని ప్రదర్శించడానికి, కోల్పోయిన ప్రాణాలను గుర్తుంచుకోవడానికి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సంఘాలు కలిసి నిలిచాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా 38 మిలియన్ల మంది ఈ వైరస్ తో జీవిస్తున్నారని అంచనాయని, గత 40 సంవత్సరాలలో 35 మిలియన్లకు పైగా ప్రజలు హెచ్ఐవి లేదా ఎయిడ్స్ సంబంధిత వ్యాధులతో మరణించారని, ఇది చరిత్రలో అత్యంత వినాశకరమైన మహమ్మారిలలో ఒకటిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ జగన్నాధరెడ్డి, ట్రాన్సజెండర్ న్యాకి మల్లికా అమ్మ, సుధాకర్, విజయలక్ష్మి, అవుట్ రీచ్ వర్క్బ హామీదా, అరుణ, రవి, దేవి, హాజరా, పీర్, ఎడ్యుకేటర్స్ పాల్గొన్నారు.



మానవహారంగా నిలిచి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

# భగవద్గీత మనుషులను మంచిమార్గంలో నడిపిస్తుంది

### ఘనంగా గీతా జయంతి వేడుకలు ..

**పామిడి, డిసెంబర్ 1:**
భగవద్గీత మనుషులను మానవత్వం కలిగిన మంచి మార్గంలో నడిపిస్తుందని శ్రీ సరస్వతీ విద్యామందిరం ప్రధానోపాద్యాయుడు శ్రీనివాసన్, కమిటీ నిర్వాహకులు బి.వి.రత్నమయ్య, నగరూరు విశ్వనాథ్, వ్యక్తిత్వ వికాస నిపుణులు లీలా మనోహర్ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యామందిరం నందు సోమవారం గీతా జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ సాక్షాత్తు కృష్ణ భగవానుడు బోధించిన జ్ఞానము భగవద్గీత అని ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాలలో ఒకటిగా నిలుస్తుందన్నారు. సిద్ధాంత గ్రంథమైన భగవద్గీతలో వేద, వేదాంత, యోగ విశేషాలు ఉన్నాయని తెలిపారు. భగవద్గీతను తరచుగా 'గీత' అని సంక్షిప్త నామంతో పిలుస్తారంటూ దీనిని 'గీతోపనిషత్తు' అని కూడా అంటారని తెలియజేశారు. భగవద్గీత జన్మదినమైన గీతా జయంతి భారతదేశంలో జరుపుకునే అనేక వేడుకలలో ఒకటి అని ప్రతిఏటా మార్గశీర్ష మాసంలో శుక్ల ఏకాదశి నాడు జరుపుకుంటారని వెల్లడించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. లీలా మనోహర్ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యామందిరం నందు సోమవారం గీతా జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ సాక్షాత్తు కృష్ణ భగవానుడు బోధించిన జ్ఞానము భగవద్గీత అని ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాలలో ఒకటిగా నిలుస్తుందన్నారు.
సిద్ధాంత గ్రంథమైన భగవద్గీతలో వేద, వేదాంత, యోగ విశేషాలు ఉన్నాయని తెలిపారు. భగవద్గీతను తరచుగా 'గీత' అని సంక్షిప్త నామంతో పిలుస్తారంటూ దీనిని 'గీతోపనిషత్తు' అని కూడా అంటారని తెలియజేశారు. భగవద్గీత జన్మదినమైన గీతా జయంతి భారతదేశంలో జరుపుకునే అనేక వేడుకలలో ఒకటి అని ప్రతిఏటా మార్గశీర్ష మాసంలో శుక్ల ఏకాదశి నాడు జరుపుకుంటారని వెల్లడించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


భగవద్గీత సారాంశాన్ని వివరిస్తున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు లీలా మనోహర్


మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డితో యాడికి వైకాపా మండల కన్వీనర్ సంజీవ రాయుడు

## బుగ్గనను కలిసిన వైకాపా మండల కన్వీనర్ సంజీవ రాయుడు

**యాడికి, డిసెంబర్ 1 :**
యాడికి మండలం సరిహద్దు నంద్యాల జిల్లా బోంచేరుపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఊరి దేవర సందర్భంగా సోమవారం మాజీ ఆర్థిక శాఖ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తో యాడికి వైకాపా మండల కన్వీనర్ ఎం . సంజీవ రాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం గురించి , పార్టీ వ్యవహారాల గురించి , ప్రస్తుత స్థితిగతుల గురించి ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సంజీవ రాయుడు తెలిపారు. యాడికి మండలం వైకాపా పార్టీ గురించి , పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే నాయకుల గురించి కార్యకర్తల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.


పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు

## 95 శాతం పైగా పింఛన్ల పంపిణీ

**ఆత్మకూరు, డిసెంబర్ 1:**
ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో సోమవారం95 శాతానికి పైగా పింఛన్ల పంపిణీ చేసినట్లు ఎంపీడీవో లక్ష్మీనరసింహ తెలిపారు. మండలంలో 5755 పింఛన్ల కొరకు రెండు కోట్ల 56 లక్షల 5 వేల రూపాయలు మంజూరైనదని ఇందులో 95% పైగా పూర్తి చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది ఇతర శాఖల అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.


యాడికి సీఐ శ్రీనివాసులు

## యాడికి సీఐగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

**యాడికి, డిసెంబర్ 1:**
యాడికి మండలం నూతన సీఐగా ఆర్.శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం యాడికి పోలీస్ స్టేషన్ నందు వచ్చి అనంతరం యాడికి శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని బాధ్యతలు స్వీకరించారు గతంలో ఇక్కడ సీఐగా పనిచేస్తున్న ఈరన్నను అనంతపురం వి ఆర్ కు వెళ్లడంతో అనంతపురం వీఆర్ లో ఉన్న శ్రీనివాసులు సోమవారం యాడికి పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాసులును ఎస్ఐ వెంకటరమణ, పోలీస్ సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.


వార్డులో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, డిసెంబర్ 1:**
తాడిపత్రి పట్టణంలో సోమవారం సాయంత్రం శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పర్యటించారు. మెయిన్ బజారు నందు పర్యటించి ప్రజల సమస్యలు అడిగితెలుసుకున్నారు. పలువురు కాలనీవాసులు సమస్యలను ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మునిసిపల్ కౌన్సిల్ మెంబర్లు, ఎక్సఫిసియో మెంబర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, టీడీపీ, బీజేపీ జనసేన కూటమి నాయకులు, జేసీ అభిమానులు పాల్గొన్నారు



హనుమంతునికి పూలతో అలంకరణ

## నేడు కెంకెరలో హనుమ జయంతి వేడుకలు

*యువ నాయకుడు కంకేర భరత్ కుమార్..*

**అమరాపురం, డిసెంబర్ 1:** మండల పరిధిలోని హేమావతి పంచాయతీ కంకేర గ్రామంలో మంగళవారం 13వ హనుమజయంతి వార్షికోత్సవ ఉత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు యువ నాయకుడు కంకేర భరత్ కుమార్ తెలిపారు. స్వామివారి ఉత్సవమూర్తిని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో జై భజరంగి గెలయరా బలగ మరియు కేంకెర గ్రామస్తులు కే.కే.ఆర్ లయన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు భరత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## గృహ నిర్మాణం జియో ట్యాగ్ గడువు పొడిగింపు

*మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న ..*

**రొళ్ల, డిసెంబర్ 1 :**



ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం కింద గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకొన్నా లబ్ధిదారులు జియో ట్యాగింగ్ కోసం ఈ నెల 14 వరకు గడువు పెంచినట్లు మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న తెలిపారు. ఆయా పంచాయతీ సచివాలయం హౌసింగ్ ఇంజనీరింగ్ సిబ్బంది వద్ద గృహ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన మీ స్థలంలో జియో ట్యాగింగ్ చేయించుకోవాలని అదేవిదంగా ఇళ్లకు కూడా జియో ట్యాగింగ్ చేసుకోవాలన్నారు.కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పొజిషన్ సర్టిఫికెట్ జాబ్ కార్డ్ ను హౌసింగ్ అధికారులు అందించాలని తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న కోరారు.



హనుమంతునికి పూలతో అలంకరణ

## నేడు హలకూరులో హనుమ జయంతి వేడుకలు


*ఆలయ కమిటీ సభ్యులు జగదీష్ గౌడ్ ..*

**అమరాపురం, డిసెంబర్ 1:** మండల పరిధిలో హలకూరు గ్రామంలో మంగళవారం హనుమజయంతి వార్షికోత్సవ ఉత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు జగదీష్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఉదయం స్వామివారి ఆలయ ప్రాంగణంలో హోమం, అభిషేకం, ప్రత్యేక పూజలు మరియు మధ్యాహ్నం హారతి ఉత్సవాలు అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గృహ నిర్మాణం జియో ట్యాగ్ గడువు పొడిగింపు

*లి తెదేపా మండల అధ్యక్షులు డి తిప్పేస్వామి.*

**అగళి, డిసెంబర్ 1 :** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారులు జియో ట్యాగింగ్ కోసం ఈ నెల 14 వరకు గడువు పెంచినట్లు మండల పార్టీ అధ్యక్షులు డి తిప్పేస్వామి తెలిపారు. ఆయా పంచాయతీ సచివాలయం హౌసింగ్ ఇంజనీరింగ్ సిబ్బంది వద్ద గృహ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన మీ స్థలంలో జియో ట్యాగింగ్ చేయించుకోవాలని అదేవిదంగా 2014 నుండి 2019లో మంజూరైన ఇళ్లకు కూడా జియో ట్యాగింగ్ చేసుకోవాలన్నారు.కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,పొజిషన్ సర్టిఫికెట్ జాబ్ కార్డ్ ను హౌసింగ్ అధికారులకు అందించాలని తెదేపా మండల కన్వీనర్ డి తిప్పేస్వామి కోరారు..



# భగవద్గీత పారాయణం ప్రతి ఒక్కరిని మంచి మార్గంలో నడిపిస్తుంది

## గుప్తా కళాశాలలో ఘనంగా గీతా జయంతి వేడుకలు..

**అగళి, డిసెంబర్ 1:** మండల కేంద్రంలోని కె.జి.ఏ గుప్తా కళాశాలలో సోమవారం గీతా జయంతి వేడుకలను కళాశాల బృందం విద్యార్థులు కలసి ఘనంగా జరుపుకున్నారు. భగవద్గీత పారాయణం ప్రతి ఒక్కరిని మానవత్వం కలిగిన మంచి మార్గంలో నడిపిస్తుందని వక్తలు పేర్కొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ హనుమంతరాయప్ప, ఎంఈఓ కృష్ణమూర్తిరాజు,ఇరిగేపల్లి జడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర,విశ్రాంత బ్యాంకు మేనేజర్ కృష్ణమూర్తి,శ్రీనివాస్ మూర్తి,కళాశాల ఉపాధ్యక్షులు బిటి కృష్ణప్ప, సెక్రటరీ శ్రీనివాస్, కోఆర్డినేటర్ శివప్ప, విశ్రాంత ఉద్యోగి సత్యనారాయణప్ప,ట్రస్ట్ రవికుమార్ రంగనాథప్ప తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కళాశాల కమిటీ బృందం అతిథులందరికీ పూలమాలలో శాలువాలు కప్పి సన్మానించారు అనంతరం అతిధులు మాట్లాడుతూ సాక్షాత్తు కృష్ణ భగవానుడు బోధించిన జ్ఞానము భగవద్గీత అని ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాలలో ఒకటిగా నిలుస్తుందని అన్నారు. సిద్ధాంత గ్రంథమైన భగవద్గీతలో వేద,



భగవద్గీత పారాయణం చేస్తున్న దృశ్యం

వేదాంత,యోగ విశేషాలు ఉన్నాయని తెలిపారు. భగవద్గీతను తరచుగా'గీత' అని సంక్షిప్త నామంతో పిలుస్తారు దీనిని 'గీతోపనిషత్తు'అని కూడా అంటారనితెలియజేశారుభగవద్గీత జన్మదినమైన గీతా జయంతి భారతదేశం లో జరుపుకునే అనేక వేడుకలలో ఒకటి అని ప్రతిఏటా మార్గశిర మాసంలో శుక్ల ఏకాదశి నాడు జరుపుకుంటారని వెల్లడించారు.ఈకార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రఘురాం, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం అవగాహన ర్యాలీ

## వైద్యాధికారుల ఆధ్వర్యంలో మానవహారం.. ప్రజల్లో జాగృతి సృష్టించిన వైద్యసిబ్బంది..

**ముదిగుబ్బ, డిసెంబర్ 1:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రం ముదిగుబ్బలో వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారి డా.రాజేంద్ర నేతృత్వంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం నుంచే ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని దొరిగల్లు రోడ్డుపైగా సాగి, చివరగా బస్టాండ్ ప్రాంతంలోని నాలుగు రోడ్ల కూడలిలో ముగిసింది. అనంతరం వైద్య సిబ్బంది మానవహారం ఏర్పాటు చేసి, ప్రజలకు ఎయిడ్స్ నివారణపై కీలక సందేశాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రభుత్వ వైద్యాధికారి డా.రాజేంద్ర, డా.శ్వేత మాట్లాడుతూ... "ఎయిడ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి పౌరునిలోనూ అవగాహన పెరుగాలి. హెచ్ఐవి సోకకుండా ఉండేందుకు జాగ్రత్తలు పాటించడం, సమయానికి పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యం" అని పేర్కొన్నారు. ఐసీటీసీ కౌన్సిలర్ జి.వెంకట నారాయణ మాట్లాడుతూ... "హెచ్ఐవి పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితం. ప్రజలు భయపడకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలి. ముందస్తు



ఎయిడ్స్ పై ర్యాలీ నిర్వహిస్తున్న ముదిగుబ్బ పిహెచ్సి సిబ్బంది

పరీక్షలతో ప్రాణాలను రక్షించుకోవచ్చు" అని చెప్పారు. వైద్య సిబ్బంది ప్రజలకు హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, అపోహల నివృత్తి వంటి అంశాలపై వివరించి అవగాహన కల్పించారు. యువత, గర్భిణీలు, సాధారణ ప్రజలందరూ పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సరస్వతమ్మ, పీహెచ్ఎన్ లలితమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి నర్సింగ్ స్టాఫ్, ఆస్హా, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ముదిగుబ్బలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన తెచ్చిపెట్టింది. అదేవిధంగా పట్నం పిహెచ్సి సిబ్బంది మనకు వేముల క్రాస్ లో ర్యాలీ అనంతరం అవగాహన సదస్సు నిర్వహించారు.

# అగళి మండలంలో 90శాతం పించన్ల పంపిణీ

## ఎంపీడీవో జి గంగాధర్..

**అగళి, డిసెంబర్ 1 :** మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో సోమవారం దాదాపు 90 శాతం పింఛన్ల పంపిణీ చేసినట్లు ఎంపీడీవో జి గంగాధర్ తెలిపారు. మండలంలో అన్ని రకాల 5261 పింఛన్ల కు గాను రెండు కోట్ల 22లక్షల 91వేల 500రూపాయలు మంజూరైనదని ఇందులో సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు 4666 మంది లబ్ధిదారులకు పంపిణీ జరిగిందని



నడవలేని వృద్ధురాలికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్న ఎంపీడీవో గంగాధర్



నడవలేని వృద్ధురాలికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్న ఎంపీడీవో గంగాధర్

సాయంత్రానికి దాదాపు 90 శాతం వరకు పంపిణీ జరిగిందన్నారు. ఇందులో భాగంగా రామనపల్లి పంచాయతీ కసాపురం గ్రామంలో ఎంపీడీవో గంగాధర్ పంచాయతీ కమిటీ అధ్యక్షుడు శివన్న తో పాటు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామపంచాయితీ సిబ్బంది ఇతర శాఖల అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

# తేజ డైరీ యాజమాన్యం కార్మికుల శ్రమ దోపిడీ

## కార్మిక చట్టాల ఉల్లంఘన.. యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి .. ధర్మవరం ఆర్డీఓకు వినతిపత్రం.. బిఎస్పీ ఇన్చార్జి సాకే వినయ్ కుమార్..

**బత్తలపల్లి, డిసెంబర్ 1:** బత్తలపల్లి మండలం లింగారెడ్డిపల్లి గ్రామ సమీపంలో నడుస్తున్న తేజ డైరీ యాజమాన్యం కార్మిక చట్టాలను,రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను బహిరంగంగా ఉల్లంఘిస్తూ కార్మికులను తీవ్రంగా దోచుకుంటోందని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఆరోపించింది.కార్మికులకు జరుగుతున్న శ్రమ దోపిడీపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఎస్పీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి సాకే వినయ్ కుమార్ నాయకత్వంలో ఆర్డీవో మహేష్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు.అనంతరం సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ,డైరీలో లోడింగ్, అన్లోడింగ్,ప్యాకింగ్,యంత్రాల నిర్వహణ వంటి శ్రమాత్మక పనులలో కార్మికులు దుర్భర పరిస్థితుల్లో పనిచేస్తున్నారని తెలిపారు.కార్మిక చట్టాల ప్రకారం నెలకు కనీసం 16,000 వేతనం ఇవ్వాల్సి ఉండగా,యాజమాన్యం కేవలం 10,000 నుండి 11,000 మధ్య మాత్రమే చెల్లిస్తూ,మిగిలిన మొత్తాన్ని అక్రమంగా లాక్కుంటోందని వినయ్ కుమార్ విమర్శించారు.ఇది కనీస వేతనాల చట్టం,1948 మరియు వేతన చెల్లింపు చట్టం,1936 లను బహిరంగంగా ఉల్లంఘించడమేనని స్పష్టం చేశారు.అదేవిధంగా యాజమాన్యం కార్మికులతో ముప్పై రోజులు నిరంతరంగా పని చేయిస్తూ,వారం సెలవు లేదా పండుగ సెలవులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ,ఆదివారము,ప్రత్యేక సెలవు రోజుల్లో పని



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

చేసినప్పుడు ఇవ్వాల్సిన రెట్టింపు వేతనాన్ని కూడా నిరాకరిస్తున్నారని తెలిపారు.ఇది కర్మాగారాల చట్టం,1948 లోని 79వ అధికరణాన్ని అతిక్రమించడమేనని పేర్కొన్నారు.కార్మికుల భద్రత కొరకు అగ్ని ప్రమాద నియంత్రణ,రక్షణ పరికరాలు,భద్రతా ప్రమాణాలు లేకపోవడం అదే చట్టంలోని 7-ఏ అధికరణంను ఉల్లంఘించడమేనని వివరించారు.పేదల రక్తాన్ని పీల్చే ఈ దోపిడీ ధోరణిని ఇకపై ఏమాత్రం సహించము,అని సాకే వినయ్ కుమార్ గట్టిగా హెచ్చరించారు.అధికార యంత్రాంగం వెంటనే విచారణ జరిపి, కార్మికులకు న్యాయం చేసి,తేజ డైరీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.లేనిపక్షంలో తేజ డైరీ ముందు భారీ స్థాయిలో ఆందోళనలు,ధర్నాలు,ర్యాలీలు చేపట్టాల్సి వస్తుంది.దాని బాధ్యత ప్రభుత్వానిదే,అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ వెంకటేష్,శివయ్య,రేగాటిపల్లి కొండ తదితర బహుజన సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో నరసింహనాయుడు

## ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

*మండలంలో 95 శాతం పూర్తి .. పర్యవేక్షించిన ఎంపీడీవో నరసింహనాయుడు..*

**బత్తలపల్లి, డిసెంబర్ 1:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వృద్ధాప్య, వితంతు, వికలాంగుల సామాజిక పింఛన్లను డిసెంబర్ నెలకు సంబంధించి సోమవారం ఉదయం నుంచి బత్తలపల్లి మండలంలో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సచివాలయం ఉద్యోగులు, కార్యదర్శులు, వీఆర్వోలు కలిసి లబ్ధిదారుల నివాసాల వద్దే పింఛన్ నగదును అందజేశారు. మండలంలో మొత్తం 6,171 మంది వృద్ధాప్య,వితంతు,వికలాంగ తదితర సామాజిక పింఛన్ల లబ్ధిదారులు ఉండగా, సోమవారం సాయంత్రం 6 గంటల వరకు 5,865 మందికి నగదు పంపిణీ పూర్తయిందని, ఇది 95 శాతం అని ఎంపీడీవో నరసింహనాయుడు తెలిపారు. రాత్రి 7 గంటల వరకు కూడా పంపిణీ కొనసాగుతుండడంతో ఈ శాతం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. మండలంలోని సంజీవపురంలో ఎంపీడీవో నరసింహనాయుడు, డిప్యూటీ ఎంపీడీవో కిష్టప్ప పింఛన్ల పంపిణీ పర్యవేక్షించారు.





నల్లమాడ బస్టాండ్ కూడలిలో ఎయిడ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం..

## ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం

**నల్లమాడ, డిసెంబర్ 1:** ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం అంటూ సోమవారం నల్లమాడలో వైద్య ఆరోగ్య సిబ్బంది జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా " మనపంతం ఎయిడ్స్ అంతం " ఎయిడ్స్ మహమ్మారి ని ప్రారదోలుతాం అనే నినాదం గ్రామంలోని ప్రధాన దారిలో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలి లో మానవహారం చేపట్టి ప్రజలకు ఎయిడ్స్ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఎయిడ్స్ బారిన పడినవారిని చిన్నచూపు చూడకూడదని అన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని వారిని సమాజం గౌరవించాలన్నారు. ఎయిడ్స్ రహిత సమాజం కోసం తమ వంతుగా కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు అజయ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో జి. శ్రీనివాసులు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యం. రామచంద్ర, ప్రభుత్వ వైద్య ఆరోగ్య సిబ్బంది నందిని బాయి, అశృన్నీషా, దీప్తి, ఆరోగ్య సిబ్బంది. ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు, ఆశా కార్యకర్తలు వనజ, అరుణ, జన జాగృతి సభ్యులు, జూనియర్ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## సూర్య శేఖర్ రాజుకు పరామర్శ

**ముదిగుబ్బ, డిసెంబర్ 1:** దొరిగిల్లు పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు సూర్య శేఖర్ రాజు ఇటీవల వ్యవసాయ పనుల్లో భాగంగా కాలికి తీవ్రగాయం కావడం, వెంటనే వైద్యుల పర్యవేక్షణలో శస్త్రచికిత్స చేయించడం జరిగింది. ప్రస్తుతం ఆయన ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటూ చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ముదిగుబ్బ మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ వ్యక్తిగతంగా సూర్య శేఖర్ రాజు నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. శస్త్రచికిత్స తరువాత ఆయన ఆరోగ్య పరిస్థితి, పరిస్థితులపై వైద్యులిచ్చిన సూచనలు, చికిత్స వివరాలను కుటుంబ సభ్యుల నుంచి తెలుసుకున్నారు. సూర్య శేఖర్ రాజు త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలోకి రావాలని తుమ్మల మనోహర్ ఆకాంక్షించారు. పార్టీకి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న నాయకుడు త్వరితగతిన ఆరోగ్యవంతంగా కావాలని స్థానిక టిడిపి నాయకులు కూడా ప్రార్థించారు. పరామర్శ కార్యక్రమంలో కొలసాని చంద్ర, చలమప్ప స్థానిక నాయకులు, టిడిపి కార్యకర్తలు పాల్గొని సూర్య శేఖర్ రాజుకు ధైర్యం చెప్పారు.



సూర్యశేఖర రాజుతో మాట్లాడుతున్న తుమ్మల మనోహర్

## ప్రతి నెల 1న ఠంచనుగా ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

*మార్కెట్ డైరెక్టర్ ఎంఆర్ శివరాములు..*

**అగళి, డిసెంబర్ 1:** ప్రతినెల ఒకటో తేదీన తూచా తప్పకుండా ఠంచనుగా పెన్షన్లు పంపిణీజరుగుతోందని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం ఆర్ శివరాములు పేర్కొన్నారు.మండల కేంద్రమైన అగళి లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్ శివరాములు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు వితంతువులు వృద్ధులు దివ్యాంగులకు పెరిగిన పెన్షన్ మొత్తాలు వారి జీవితాలకు ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు.ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పెన్షన్ మొత్తాన్ని పెంచడమే కాక అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతినెల ఒకటో తేదీనే సకాలంలో టంచనుగా పెన్షన్ పంపిణీ జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం ఆర్ శివరాములు తో పాటు పంచాయతి కార్యదర్శి రంగానాథ్,నాయకులు కరియన్న లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ అందిస్తున్న ఎంఆర్ శివరాములు



హనుమాపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం. కంబదహాల్ లో సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్న టీడీపీ నేత మునెప్ప. చిన్నతుంబళంలో సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అవ్వాతాతలకు వరం..

# అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**పెద్దకడబూరు, డిసెంబర్ 1:**
పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అట్టహాసంగా జరిగింది. పెద్దకడబూరు గ్రామంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే బీసీ కాలనీలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, టీడీపీ బూత్ కమిటీ ఇన్ చార్జ్ తలారి అంజీ, సొసైటీ అధ్యక్షులు మీ సేవ ఆంజనేయులు వృద్ధులు, వికలాంగులు, వితంతులకు పింఛన్లు పంపిణీ చేశారు. బసలదొడ్డిలో టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున,



జాలవాడిలో పింఛన్లను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

చిన్నతుంబళంలో సొసైటీ అధ్యక్షులు కందనాతి నరసప్ప, టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణ, టీడీపీ యువనేత శివ, కల్లుకుంట, కంబళదిన్నెలో టీడీపీ నాయకులు నాగేంద్ర, శంకర్, జాలవాడిలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, రేషన్ డీలర్ శ్రీనివాసులు, కంబదహాల్ లో టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప అవ్వాతాతలకు సామాజిక పింఛన్లను అందజేశారు. హెచ్ మురవణిలో సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, యూనిట్ ఇన్ చార్జ్ దుమ్మల శివ, బూత్ ఇన్ చార్జ్ రామలింగ, బీటీ రామ్మూర్తి, దొడ్డిమేకలలో టీడీపీ నాయకులు ప్రతాప్ రెడ్డి, నరసింహారెడ్డి, హనుమాపురంలో టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, రంగన్న, పెద్దయ్య, రాజశేఖర్, చిన్నకడబూరులో ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, బాపులదొడ్డిలో టీడీపీ నాయకులు నర్సిరెడ్డి అవ్వాతాతలకు పింఛన్లను పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అవ్వాతాతలకు వరంలాంటివని అన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖునే క్రమం తప్పకుండా ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసన్న, డీలర్ ఇమ్మానుయేలు, టీడీపీ నాయకులు కల్లు లక్ష్మన్న, కోడిగుడ్ల లక్ష్మన్న, గౌళ్ళ హనుమంతరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దకడబూరులో సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు



చిన్నకడబూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు . హెచ్ మురవణిలో అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం. దొడ్డిమేకలలో అవ్వాతాతలకు సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# బూత్ వ్యవస్థ బలోపేతానికి కృషి

**పెద్దకడబూరు, డిసెంబర్ 1 :**
టీడీపీ జాతీయ అధ్యక్షులు సీఎం నారా చంద్రబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డిల ఆదేశాల మేరకు పెద్దకడబూరు సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, జాలవాడి బూత్ కమిటీ ఇన్ చార్జ్ శ్రీనివాసులు సోమవారం ఆదోని టీడీపీ ఇన్ చార్జ్ మీనాక్షి నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఆదోని పట్టణంలోని బూత్ నంబర్ 193, 194 బూత్ మాజీ కార్పొరేటర్ బాలాజీతో కలిసి బూత్ వ్యవస్థ బలోపేతం గురించి చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు మరియు బూత్ లలో అత్యధిక మెజార్టీ గురించి చర్చించడంతోపాటు బూత్ వ్యవస్థ బలోపేతానికి పలు సూచనలు చేశారు.



ఆదోని టీడీపీ ఇన్ చార్జ్ మీనాక్షి నాయుడును కలిసిన సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, బూత్ మాజీ కార్పొరేటర్ బాలాజీకి బూత్ అభివృద్ధి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# ఛీటింగ్ కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

## ఎనిమిది జేసీబీలు రికవరీ .. ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి..

**పెద్దకడబూరు, డిసెంబర్ :**
జేసీబీలను లీజ్ కు తీసుకొని ఛీటింగ్ చేసిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి స్పష్టం చేశారు. సోమవారం పెద్దకడబూరులోని పోలీసు స్టేషన్ వద్ద సీఐ మంజునాథ్, ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిందితులు చింతకుంట నీలయ్య, చాకలి భార్గవ రాముడు, జింక నాగరాజులను మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14.09.2025వ తేదీన మధ్యాహ్నం 12.30 గంటలకు ఫిర్యాది నిర్మల బాయ్ కి చెందిన జేసీబీ (ఏపీ 04 బీఎఫ్ 3404) ని చింతకుంట నీలయ్య, భార్గవ రాముడు ఇరువురు కంటిన్యూ ఫైనాన్స్ కింద తీసుకుని, ఆ జేసీబీకి కంతులు చెల్లించకుండా, అలాగే జేసీబీని తిరిగి ఇవ్వకుండా, దాని గురించి అడిగితే వేరే వాళ్ళకు అమ్ముకున్నామని చెపుతూ మోసం చేశారన్నారు. నిర్మల బాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసు స్టేషన్ నందు క్రైమ్ నెం. 151/2025 యు/సెక్షన్ 318(4) ఆర్ /డబ్ల్యూ 3(5) బీఎస్ఎస్ గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి



ఎనిమిది జేసీబీలను సీజ్ చేసిన దృశ్యం

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కోసిగి సర్కిల్ ఇన్ స్పెక్టర్ మంజునాథ్, ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ఐలు ఆనంద్, శివరాములు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మన్న, కానిస్టేబుళ్లు మల్లిఖార్జున, హనుమంతు, భాస్కర్ లు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేశారని తెలిపారు. ఛీటింగ్ కేసులో ఇంకా కొంత మందితో కలిసి సుమారు 8 జేసీబీలను ఇలాగే మోసం చేసి అమ్మివేశారని తెలిసి, ఈ కేసును తీవ్రంగా పరిగణించి, దర్యాప్తులో భాగంగా రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయించామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో 01.12.2025వ తేదీన రాబడిన సమాచారం మేరకు ఎస్సై నిరంజన్ రెడ్డి, పోలీసు సిబ్బందితో కలిసి పెద్దకడబూరు గ్రామ శివారుల్లోని ఎల్లెల్సీ వద్ద నిందితులు చింతకుంట నీలయ్య, చాకలి భార్గవ రాముడు, జింక నాగరాజులను అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేశారన్నారు. వీరి నుంచి 8 జేసీబీలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులు జేసీబీలను అమ్మడం, తాకట్టు పెట్టడం ద్వారా సుమారు రూ. 63,10,000 తీసుకున్నారని తెలిపారు. స్వాధీనం చేసుకొన్న 8 జేసీబీలను సంబంధిత యజమానులకు కోర్ట్ ద్వారా అందజేస్తామన్నారు. ఇంకా వీరు ఎవరినైనా మోసం చేశారా? అని అన్ని కోణాల్లో విచారిస్తామని డీఎస్పీ భార్గవి వెల్లడించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కొక్కరికి రూ. 10 వేలు జరిమానా

ఎస్సై నిరంజన్ రెడ్డి..

**పెద్దకడబూరు, డిసెంబర్ 1 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదు మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ. 10 వేలు జరిమానా విధించినట్లు ఎస్సై నిరంజన్ సోమవారం విలేకరులకు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో అరెస్టు చేసన ఐదు మంది నిందితులను ఎమ్మిగనూరు జేఫ్సీఎం కోర్టులో హాజరు పరచగా అక్కడి జడ్జి ఒక్కొక్కరికి రూ. 10 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు వెల్లడించారు. కావున వాహనాలు నడిపేవారు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



మాట్లాడుతున్న ఎస్సై నిరంజన్ రెడ్డి

# పత్తి కొనుగోళ్ల నిబంధనలు సడలించాలి

రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి

**పెద్దకడబూరు, డిసెంబర్ 1:**
పత్తి కొనుగోళ్లకు సంబంధించిన సీసీఐ నిబంధనలను తక్షణమే సడలించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న, రైతు సంఘం మండల కార్యదర్శి హనుమంతు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి, మండల పరిషత్ కార్యాలయం నందు డిప్యూటీ ఎంపీడీవో జయరాముడుకు ఇందుకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు పండించిన పత్తి పంటను సీసీఐ నిబంధనలతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. ఉల్లి రైతులకు ఎకరానికి రూ. 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉల్లి రైతులకు ప్రకటించిన నష్టపరిహారాన్ని తక్షణమే రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పనిముట్లను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



డిప్యూటీ ఎంపీడీవో జయరాముడుకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు



తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ..

**కోసిగి. డిసెంబర్ 1:**
కోసిగిలోని మైనార్టీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులకు స్వయంగా పెన్షన్ల పంపిణీ చేశారు. అనంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందించే సంక్షేమం వేగంగా చేరేలా చేయాలని అధికారులకు సూచనలు చేశారు. అలాగే వారికి అందుతున్న ప్రయోజనాలు, సమస్యలు, అవసరాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అడుగు ముందుకే తీసుకెళ్లేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూపెన్షన్ పొందిన లబ్ధిదారుల ముఖాల్లో కనిపించిన సంతోషనికి కారణం నారా చంద్రబాబు నాయుడని రాఘవేంద్రరెడ్డి లబ్ధిదారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాల్ , ఎంపిడిఓ మహబూబ్ భాషా టీడీపీ మండల నాయకులు ముత్తురెడ్డి, మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి,మాజీ జడ్పీటీసీలు తోవి రామకృష్ణ,సొసైటీ చైర్మన్ నాడిగినేని అయ్యన్న,మాజీ మండల అధ్యక్షులు జ్ఞానేష్,వక్రని వెంకటేష్, అరివిలి వీరేష్,గౌస్, సాతనూరు కోసిగియ్య, హొళగుందా కోసిగియ్య,కలందర్,క్లస్టర్ ఇంచార్జ్ రంగారెడ్డి మరియు సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెన్షన్ పంపిణీ చేస్తున్న ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి



కోసిగిలోని మైనార్టీ కాలనీలో పర్యటించిన రాఘవేంద్ర రెడ్డి

## కోసిగితో ఘనంగా గీతా జయంతి వేడుకలు

**కోసిగి డిసెంబర్ 1 :**
కోసిగి సిద్ధప్ప కాలనీలో ఉన్న గీతా మందిరంలో సోమవారం గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మంగళి గోవింద్, వెంకట రెడ్డి,నరసింహులు,లు మాట్లాడుతూ పురాణేతిహాసాలు ఎన్ని ఉన్న అవేమి చదవకపోయినా ఒక భగవంత్ గీతా చదివిన చాలని వారు అన్నారు. అంతటి జ్ఞానాన్ని ప్రసాదించే పవిత్ర గ్రంథం ఆవిర్భావించిన రోజు ఈ రోజు అని అన్నారు.అందుకే నేడు గీతా జయంతి జరుపుకుంటామన్నారు. జీవితంలో గీతా సారాంశం అచరిస్తే పరాజయం ఉండదనడానికి మహాభారతమే నిదర్శనం అన్నారు.ప్రతి ఇంట్లో భగవంత్ గీతా ఉండాలనిఅన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు భగవంత్ గీతా మొదటి దశ నుంచి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు నాగరాజు, ముంకుదా కిష్టప్ప, చిరుక తాయన్న,హరినాథ్, బాపురం అంజనేయులు, నర్సిరెడ్డి, ముకప్ప, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు



గీతా జయంతి వేడుకలు నిర్వహించిన దృశ్యం


పెన్షన్ పంపిణీ చేస్తున్న టిడిపి నియోజకవర్గం ఇన్చార్జి భూపేష్ రెడ్డి

## పెన్షన్ పంపిణీలో పాల్గొన్న భూపేష్ రెడ్డి

**ముద్దనూరు, డిసెంబర్ 1 :**
మండల పరిధిలోని పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అధికారులతో పాటు టిడిపి నియోజకవర్గం ఇన్చార్జి భూపేష్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన వృద్ధులకు, కళాకారులకు, వికలాంగులకు, అర్హత ఉన్న వారికి పెన్షన్ పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో,మండల పరిధిలోని పెనికలపాడు లో ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, తోపాటు ఆయన పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రకాలు ప్రతి ఒక్కరిని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామ నాయకులు కార్యకర్తలు పెన్షన్ దారులు పాల్గొన్నారు.


రైతులతో కలసి ఫసల్ బీమా పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఏవో అమరనాధరెడ్డి

## రబీ పంటలకు బీమా చేసుకోండి

### ఏవో అమరనాధరెడ్డి.

**దువ్వూరు, డిసెంబర్ 1:**
రైతులు రబి పంట కాలంలో సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంటల బీమా చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, ఏవో అమరనాధరెడ్డి తెలియజేశారు, రబీలో సాగు చేసిన పంటలైన మినుము, జొన్న, సెనగ ప్రొద్దుతిరుగుడు, నువ్వులు వేరుశనగ,పెసర మరియు ఎండా కారు వరి పంటలకు పంటల బీమా చేసుకునే అవకాశం ఉన్నందున, రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం దగ్గరికి వెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు దగ్గర పంట ధ్రువీకరణ పత్రం తీసుకుని పొలం యొక్క వన్ బి, ఆధార్, బ్యాంకు పాస్బుక్ తీసుకొని, దగ్గర్లోని మీసేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని దువ్వూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ నాథ్ రెడ్డి తెలిపారు.


ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

## ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**రామకుప్పం, డిసెంబర్ 1:**
సమాజంలో ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని విజాలాపురం వైద్యాధికారి పూజిత తెలిపారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై ర్యాలీ చేపట్టి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ నివారణకు ప్రతి ఒక్కరి బాధ్యత, తమ జీవితాన్ని కాపాడుకుందాం, ఎయిడ్స్ ని నిర్మూలిద్దాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాలు ,జ్యోతి, లావణ్య, సంధ్య, ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


హౌసింగ్ ఏఈ ప్రతాపరెడ్డి

## ఇంటి నిర్మాణం దరఖాస్తు గడువు పొడిగింపు

### హౌసింగ్ ఏఈ ప్రతాపరెడ్డి ..

**ముద్దనూరు, డిసెంబర్ 1 :**
ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహములేని వారి దరఖాస్తుల ఈనెల 15 వరకు ప్రభుత్వం గడువు పొడిగించినట్లు హౌసింగ్ ఏఈ ప్రతాపరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలోనవంబర్ 30వ వరకు దరఖాస్తు లు స్వీకరించబడును అని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో అప్పుడు అంతవరకే గడువు ఉన్నట్లు తెలిపారు.లబ్ధిదారులు స్థలం ఉండి దరఖాస్తు చేసుకోవడంలో వైఫల్యం చెందితే ఈ నెల 15లోగా సంబంధిత సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్లు

**దువ్వూరు , డిసెంబర్ 1 :**
ప్రతి పేద కుటుంబానికి నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్ అందిస్తున్న దేశంలోనే ఆదర్శప్రాయమైన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచిందని టిడిపి నాయకులు పెంచికలపాటి వెంకట సుబ్బయ్య నాయుడు తెలిపారు. సోమవారం ఉదయం దువ్వూరు పట్టణంలో టిచర్స్ కాలని నందు ఎన్టీఆర్ భరోసా భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో,స్థానిక సచివాలయ సిబ్బందికి గురు లక్ష్మి లతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలా సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తూ పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుతున్నామన్నారు. వికలాంగులకు ?6,000, డయాలసిస్ పేషెంట్లకు ?10,000, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి ?15,000 పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి విస్తృతమైన పెన్షన్ పథకం లేదని, ఇది కూటమి ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమన్నారు. గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ?51,000 కోట్ల రూపాయలను పింఛన్ల రూపంలో పంపిణీ అందిస్తున్నామని, ఇది పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి గారి 2047 "వికసిత భారత్" లక్ష్యాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశును కూడా "సువర్ణాంధ్రప్రదేశ్"గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.


పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు

## గుంతలు పూడ్చండి

### తహసీల్దార్‌కు రైతుల వినతిపత్రం.

**దువ్వూరు, డిసెంబర్ 1:**
మండల పరిధిలోని నీలాపురం గ్రామ రెవెన్యు నీలపురం తండా దగ్గర కొంత మంది 301 సర్వేనెంబర్‌లో కొన్ని నెలలుగా గ్రావెల్ తోలుతున్నారు. దాని వల్ల పెద్ద గుంత ఏర్పడి తెలుగుగంగ కాలువ నుండి లీకైన నీళ్లు ఊరుతున్నాయి. దీనివలన పక్కన ఉన్న రైతు ఆ నీటిని రోడ్డు కు గండిపెట్టి పైపు వేసి మిగతా పొలాల మీద వదులుతున్నాడు. దీని వలన మిగత మంది రైతుల పంట పొలాల్లో నీరు ఎకువ కావడంతో పంటలు దెబ్బతింటూనాయి. గతంలో ఎప్పుడు నీళ్లు వచ్చెవి కావు, వర్షం పడిన నీళు కాలువ వెంట పోయి ఎటువంటి నష్టం వచ్చెది కాదు, గండిని పూడ్చి గ్రావెల్ తోలకుండా ఆపాలని దువ్వూరు తహసీల్దార్ సంజీవరెడ్డి కి నీలాపురం రైతులు వినతిపత్రం అందజేశారు, తమ అందరిపోలాలు పట్టా భూములు, అయితే 301 సర్వేనెంబరు లో గ్రావెల్ తోలు స్థలమును గతంలో తండావాసులకు డికెటి పట్టాలు ఇచ్చారని నీలాపురం గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై తహసిల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ సమస్య ఉన్న ప్రదేశం పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల కృష్ణారెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి..

**అట్లూరు, డిసెంబర్ 1:**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు,ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు బద్వేల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు విజయమ్మ. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గం, అట్లూరు మండలం, కొండూరు గ్రామంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం వర్షంలో సైతం చేపట్టడం జరిగింది.


పెన్షన్ పంపిణీ చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి


తహసీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి పాల్గొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు.వారు మాట్లాడుతూ వృద్ధులు వితంతువులకు 4000 రూపాయలు, దివ్యాంగులకు, వ్యాధిగ్రస్తులకు 5000 రూపాయలు, కిడ్నీ, కాలేయము, తల సేమియా బాధితులకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15000 రూపాయలను ప్రతినెల ఒకటో తేదీన ఇస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని కొనియాడారు.ముఖ్యమంత్రివర్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు. మల్లికార్జున రెడ్డి వెంట యూనిట్ ఇన్చార్జి 1 అల్లం వెంకటసుబ్బయ్య , %దీ నూా% లు వెంకటసుబ్బయ్య , గోపాల్ రెడ్డి , కొండూరు పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోవిల్ల గణేష్ రెడ్డి , పంచాయతీ సెక్రెటరీ నాగలక్ష్మి , పంచాయతీ సిబ్బంది, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**శ్రీశైలం, డిసెంబర్ 1:**
శ్రీశైలం దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు, పలువిభాగాల అధికారులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు ఉదయం 10.00లకు ఆలయప్రాంగణంలోని శ్రీగోకులం ఆధునీకరణ పనులకు భూమిపూజ చేశారు. గంగాధర మండపం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విరాళాల స్వీకరణ కేంద్రం ప్రారంభించారు. ఈ నూతన విరాళాల కేంద్రంలో మొదటి విరాళంగా శ్రీ ఎస్.ఆర్.ఆర్. వెంకట శివ సాకేత్ వర్మ, గవరవరం, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా వారు రూ. 1,01,116 అన్నప్రసాద వితరణకు విరాళంగా అందజేశారు. పరిపాలనా కార్యాలయంలో ధర్మకర్తల మండలి అధ్యక్షుల ఛాంబర్‌ను ప్రారంభించారు. శ్రీస్వామివారి స్పర్శదర్శనం, అతిశీఘ్ర దర్శన టిక్కెటుదారులకు ఉచిత లడ్డుప్రసాదాలు అందజేత కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమ్మవారి ఆలయ వెనుకభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన కైలాసకంకణాల విక్రయ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఆలయప్రాంగణంలోని శ్రీగోకులాన్ని దాత సహకారంతో ఆధునీకరించామన్నారు. ఈ ఆధునీకరణ పనులకు శ్రీ నాగదుర్గాప్రసాద్, సాయిస్కిల్స్ కళామందిరం, హైదరాబాద్ వారు ముందుకు వచ్చారు అదేవిధంగా స్పర్శదర్శనం మరియు అతిశీఘ్రదర్శన భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదాలు అందించారు. విరాళాల పథకాలకు రూ. 50,000 ఆ పై మొత్తాన్ని విరాళంగా చెల్లించే దాతలకు నిబంధనల మేరకు ఆయా సదుపాయాలు కల్పిస్తామన్నారు. శ్రీస్వామివారి స్పర్శదర్శనం మరియు అతిశీఘ్రదర్శనం టిక్కెట్టుదారులు లడ్డు ప్రసాదాల విక్రయకేంద్రంలోని కౌంటరు నెం. 9 మరియు 10 ద్వారా లడ్డు ప్రసాదాలను ఉచితంగా పొందవచ్చునన్నారు. భక్తులందరూ ఆలయం నుంచి వెలుపలకు వచ్చిన వెంటనే కైలాసకంకణాలను కొనుగోలు చేసేందుకు వీలుగా ఆలయ వెనుకభాగంలో ఈ విక్రయకేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ధర్మకర్తల మండలి అధ్యక్షులు కార్యనిర్వహణాధికారి , ధర్మకర్తల మండలి


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ధర్మకర్తల మండలి అధ్యక్షులు కార్యనిర్వహణాధికారి ధర్మకర్తల మండలి సభ్యులు


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు


వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

**ప్రొద్దుటూరు, డిసెంబర్1**
ప్రొద్దుటూరులోని ధర్మల్ రోడ్డులో ఉండే విశ్వప్రేమ వృద్ధాశ్రమంలో సోమవారం అంబాసిడర్స్ ఆఫ్ క్రైస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు కమిటీ పెద్దలు స్వయంగా భోజనం వడ్డించారు. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ నక్కోళ్ల బాలు, వైస్ ప్రెసిడెంట్ వినయ్, సెక్రటరీ పీటీ శామ్యూల్, జాయింట్ సెక్రటరీ స్వరూప్, ప్యానెల్ మెంబర్ సునీల్, మెంబర్స్ గోన కాలేబు,డేవిడ్, ఉదయ్, విజయ్ భాస్కర్, రమేష్, మాలే కాలేబు, సునీల్ కుమార్, రూఫస్ తదితరులు పాల్గొన్నారు.



ఎయిడ్స్ నివారణ ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**బద్వేల్, డిసెంబర్ 1:**
బద్వేల్ మండలం తో ట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తో ట్టి గారి పల్లె నందు డాక్టర్ జి రాజేష్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సమావేశం, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి రాజేష్ కుమార్ వైద్యాధికారి మాట్లాడుతూ నా ఆరోగ్యము నా హక్కు పూర్తిగా ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని హెచ్ఐవి ఎయిడ్స్ సోకిన వారిని, గోప్యంగా ఉంచబడునని ఐరిస్క్ ఏరియాను గుర్తించి ఇన్ఫెక్టెడ్ అయినటువంటి సి రంజీలు, బ్లడ్ మొదలగు వాటిని గురించి ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సచివాలయంలో ఏరియా నందు ఐరిస్క్ గ్రూపులో గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా వారికి పూర్తిగా హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది, అనంతరము ర్యాలీలు పురవీధులలో జరిపి హెచ్ఐవి ఎయిడ్స్కు నివారణ ఒకటే మార్గం కావున ప్రజలు అందరూ ఆరోగ్య విద్య ద్వారా బోధించి నివారణ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది .ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభు ప్రసాద్ కమిటీ హెల్త్ఆఫీసర్ కె చంద్రావతి సమాజం ఆరోగ్య అధికారులు ఆశా కార్యకర్తలు ప్రైమరీ హెల్త్ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



నెల్లూరు అంకయ్యకి కండువా వేసి ఆహ్వానిస్తున్న గుజ్జుల ఈశ్వరయ్య

## వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్‌లో చేరిన నెల్లూరు అంకయ్య

**బద్వేల్, డిసెంబర్ 1 :**
విజయవాడ హనుమాన్ పేట్ లోని ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య నెల్లూరు జిల్లా సైదాపురం మండలం కొమ్మిపాడు రెవెన్యూ గ్రామం. గ్రామ రెవెన్యూ సహాయకుడు (వీఆర్ఏ) ఆయన మచ్చుల అంకయ్య. కు అసోసియేషన్ కండువా వేసి ఆహ్వానించారు, ఈ సందర్భంగా కుర్చీలో ఈశ్వరయ్య మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో దశాబ్దాల కాలంగా సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని వీఆర్ఏలు అందరూ పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని వారి అభివృద్ధి. సంక్షేమం ను దృష్టిలో ఉంచుకొని సమస్యల పరిష్కారమునకు పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. సీనియర్ వీఆర్ఏ అయిన అంకయ్య ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ తరపున వీఆర్ఏ లకు సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ జీ.వో.లు సాధించెందుకు హక్కులు కాపాడుకునేందుకు రాబోవు కాలమంతా పోరాటాల కాలంగా మారిస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని పోరాటాలే శరణ్యం అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెల్లూరు సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పంపిణీ

**రామకుప్పం, డిసెంబర్ 1:**
మండలంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం కూటమి నేతలతో కలిసి పంపిణీ చేశారు. సోమవారం వృద్ధాప్య, వితంతు, వికలాంగు తదితర లబ్ధిదారులకు 4 వేలు నుంచి 15 వేల వరకు నగదును అందజేశారు. అలాగే స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు 49 రకాల రక్త పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతల మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, జనసేన హరీష్, నేతలు సీతాపతి ,రామ్మూర్తి, చిన్నకృష్ణ, చలపతి, గుర్రప్ప, వెంకట్రామ గౌడు, కృష్ణా నాయక్, మహమ్మద్ రఫీ, సలాం సాబ్, విశ్వనాథ్, జయశంకర్, రామకృష్ణప్ప, రవి రెడ్డి, విజయ్ రెడ్డి, అవినాష్, టీవీ రవి, పద్మనాభ రెడ్డి, అల్లిశీన,బాలు, సుబ్రి ,నియాజ్, ఆదిల్, మంజునాథ్ , మురళీమోహన్, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పంపిణీ చేస్తున్న కూటమి నేతలు

## విపిఆర్ నేత్ర శిబిరానికి విశేష స్పందన

**జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చంచల బాబు యాదవ్ ..**

**ఉదయగిరి, డిసెంబర్ 1:**
ఉదయగిరి మండలంలోని గండిపాలెం పంచాయతీలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విపిఆర్ నేత్ర బస్సు శిబిరం పట్ల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, మాజీ జడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు.సోమవారం నాడు మండలంలో మొదటి రోజు విపిఆర్ నేత్ర బస్సు శిబిరం కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరికుంటపాడు మండలంలో నిర్వహించిన విపిఆర్ నేత్ర కార్యక్రమంలో సుమారుగా 5700 మందిని పరీక్షించగా అందులో 3500 మందికి కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఉదయగిరి మండలంలోని పంచాయతీల్లో జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బయన్న, వరికుంటపాడు జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర, వైస్ ఎంపీపీ మధు, గండిపాలెం చైర్మన్ వెంకటసుబ్బయ్య,విపిఆర్ ఫౌండేషన్ ఆర్గనైజర్ శంకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


కంటి వైద్య శిబిరాన్ని పరిశీస్తున్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ , టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చంచల బాబు యాదవ్

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**తెదేపా నాయకులు దమ్ము పెద్దయ్య ..**

**ఉదయగిరి(వరికుంటపాడు) డిసెంబర్ 1:**
వరికుంటపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు దమ్ము పెద్దయ్య పాల్గొన్నారు. అనంతరం నూతనంగా మంజూరు అయినటువంటి స్పౌజ్ పెన్షన్ లబ్ధిదారులకు గ్రామ పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంగళరావు, గ్రామ పార్టీ బూత్ కన్వీనర్ దమ్ము మల్లికార్జునరావు, హై స్కూల్ చైర్మన్ ఆదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో %౦౨% రంజాన్ బి కి నగదు అందించడం జరిగింది. అలాగే ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దమ్ము పెద్దయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవంతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు,సూపర్ సిక్స్ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి అలాగే మండలంలో అభివృద్ధి పరుగులు పెడుతుంది అంటే అది ఒక ఎమ్మెల్యే తోనే సాధ్యమవుతుందని అన్నారు. అలాగే ఎమ్మెల్యే ఆపదలో ఉన్న ప్రతి పేదవానికి అండగా ఉండి సమస్యను పరిష్కరిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పెన్షన్ పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు దమ్ము పెద్దయ్య

## లబ్ధిదారులకు ఇంటివద్దే 1వ తేదీ పెన్షన్ పంపిణీ

**యువనేత మార్నేని రామకృష్ణ..**

(వరికుంటపాడు) డిసెంబర్ 1:
వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.టిడిపి యువ నాయకుడు మారినేని రామకృష్ణ పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనల మేరకు ప్రజల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో మాకు ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ జరగటం ద్వారా మా యొక్క కుటుంబ పోషణకు ఎంతగానో ఉపయోగపడుతుందని వృద్ధులు మహిళలు వితంతువులు కొనియాడారు. కుటుంబ పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా నగదు కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా యువ నాయకులు మారినేని రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్థానిక సచివాలయం సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు నగదు అందించడం జరుగుతుందని అన్నారు. ఎంతోమంది అభాగ్యులకు, మహిళలకు వితంతువులకు వికలాంగులకు వివిధ కళాకారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు కుటుంబాన్ని ఆదుకుంటుందని కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్, వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. మా గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో అంతర్గత సిమెంట్ రోడ్లు అత్యధికంగా 35 లక్షల రూపాయలతో


పెన్షన్ పంపిణీ చేస్తున్న యువనేత మార్నేని రామకృష్ణ

నిర్మించడం జరిగిందని తెలిపారు.అలాగే ఎన్నో ఏళ్ల నాటి పశు వైద్యశాల కల శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి స్థానిక మంత్రివర్యులు అచ్చం నాయుడు ద్వారా ప్రస్తుతం ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఆమోదం కొరకు ఉందని త్వరలోనే స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో మంజూరు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఎస్సీ కాలనీలోని డ్రైనేజీ సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని త్వరలోనే పరిష్కారం దొరుకుతుందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎన్నో ఏళ్ల నాటి ఉప్పవాగు బ్రిడ్జ్ తెలుగుదేశం పార్టీ హయాంలోనే నిర్మించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో విద్యుత్ సబ్స్టేషన్, ప్రభుత్వ వాటర్ ప్లాంట్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ హయాంలోనే మంజూరు అయ్యాయి అని గుర్తు చేశారు.గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది అని అంటే అది కేవలం ఒక తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతుందని ఇది ప్రజలందరూ గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామంలోని ప్రజలందరూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని కోరారు. తద్వారా గ్రామంలో అభివృద్ధి అలాగే ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత చెరువు చేయడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, హార్టికల్చర్ అసిస్టెంట్ శిరీష తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినెలా 1వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పండుగరోజు

## ప్రళయం వచ్చినా 1వ తేదీ పింఛన్లు పంపిణీ.. సీఎం చంద్రబాబు సంకల్పం.. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి..

**సంగం, డిసెంబర్ 1:**
పేదల అభ్యున్నతే లక్ష్యంగా ఇచ్చిన మాటకు కట్టుబడి కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తూ ఎన్టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడేదనని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పునరుద్ఘాటించారు. ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం సంగం మండలం గాంధీజనసంఘం గిరిజనకాలనీలో ఎన్టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పంపిణీ చేశారు. జోరువానలోనూ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేదల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు అందించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదల పింఛన్ల పంపిణీకి కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్న ఏకైక ప్రభుత్వం సీఎం చంద్రబాబానాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వమని చెప్పారు. ఇది మంచి ప్రభుత్వం..మీకోసం పనిచేసే ప్రభుత్వమని, ఎంత పెద్ద తుఫాను వచ్చినా, ప్రళయం వచ్చినా సరే 1వ తేదీన పింఛన్లు ప్రతి ఇంట్లో ఇచ్చి తీరాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ప్రజలకు వివరించారు. ప్రతినెలా 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అధికారయంత్రాంగం, ప్రజాప్రతినిధులు అందరూ పేదల సేవలో ఉండేలా ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారని, ఆ మేరకు పేదలకు పండుగవాతావరణంలో పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఒక్క నెల్లూరుజిల్లాలో 3,06,299మందికి రూ.133.32 కోట్లు, ఆత్మకూరు నియోజకవర్గంలో 36,937మందికి రూ.16.18కోట్లు ఖర్చుచేస్తున్నట్లు చెప్పారు. రూ.4వేలు నుంచి రూ.15వేల వరకు లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు.


వినతిపత్రాలు స్వీకరిస్తున్న మంత్రి అనం


పెన్షన్ పంపిణీ చేస్తున్న మంత్రి అనం

**ఆత్మకూరు నియోజకవర్గంలో సలు అభివృద్ధి పనులు..**
ఆత్మకూరు నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు మంజూరైనట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. సంగం మండలంలోని గాంధీజనసంఘం గ్రామంలో రాష్ట్రీయ గ్రామస్వరాజ్ పథకం ద్వారా పంచాయతీ భవన నిర్మాణాలకు రూ.32లక్షలను కేంద్రప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ నిర్మాణాలను స్థలాన్ని పరిశీలించినట్లు మంత్రి చెప్పారు. మరో రెండు గ్రామాలకు పంచాయతీ భవననిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు చెప్పారు. వీటిని త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంత రహదారుల రూపురేఖలు పూర్తి మారుతున్నట్లు మంత్రి ఆనం చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రూ.15కోట్లతో ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు నిర్మించేలా నిధులు మంజూరు చేశామని, కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని మొదలుకానున్నట్లు చెప్పారు. గాంధీజనసంఘంలో రూ.15లక్షలు రోడ్ల నిర్మాణాలకు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే మరో 7 గ్రామాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా 27కోట్లతో రహదారి నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంజూరు చేశారని, త్వరలోనే ఇందుకు సంబంధించి ఆదేశాలు అందనున్నట్లు ఆయన చెప్పారు. సంగం మండలంలోని వీర్లగుడిపాడు గ్రామానికి రాకపోకలు కల్పించేందుకు బీరాపేరువాగుపై బ్రిడ్జి నిర్మాణానికి 25కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు మొదలుపెట్టి సంగం జాతీయరహదారితో వీర్లగుడిపాడును అనుసంధానం చేస్తామన్నారు. రెండు సబ్ స్టేషన్లు కూడా నూతనంగా మంజూరైనట్లు మంత్రి చెప్పారు. నియోజకవర్గంలో 77 చిన్న ఆలయాలకు రూ.5లక్షలు చొప్పున ఆలయాల మరమ్మతులకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. తొలుత గాంధీజనసంఘంలో పంచాయతీ భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన, రామాలయం కాంపౌండ్‌వాల్, సిమెంటురోడ్డు నిర్మాణపనులను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి, ఆర్డీవో పావని, మండలస్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## ప్రతి లబ్ధిదారునికి న్యాయం.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**ఉదయగిరి(కలిగిరి) డిసెంబర్ 1:**
కలిగిరి మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం లో ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ హాజరై, స్వయంగా లబ్ధిదారులకు పింఛన్ లను అందజేశారు.రాజాల రత్నమ్మ భర్తకు గతంలో ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ ఆయన మరణంతో నిలిచిపోయింది. కొత్తగా ప్రవేశపెట్టిన స్పౌస్ పింఛన్ పథకం ద్వారా ఆమెకు ఆ పింఛన్‌ను కేటాయించగా, ఆ తొలి పింఛన్‌ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఆమెకు అందించారు. అదే విధంగా వితంతు, వికలాంగ, వృద్ధాప్య తదితర అన్ని రకాల పెన్షన్లను


పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు అందించి, ప్రభుత్వం అందించే సహాయాన్ని నేరుగా ప్రజల దాకా తీసుకువెళ్లే విధానాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పింఛన్ మొత్తాన్ని పెంచి ప్రతి లబ్ధిదారుడికి అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే.ఈ నిర్ణయం వేలాది కుటుంబాలకు ఆర్థికంగా గట్టి తోడ్పాటును అందించడమే కాక, ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచింది. ప్రతి పేదవాడికి, అవసరమైన ప్రతి వ్యక్తికి సహాయం అందేలా చూడటం తమ ప్రభుత్వ ధ్యేయమని, సామాజిక న్యాయం సాధనలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని ఎమ్మెల్యే కాకర్ల సురేష స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, సర్పంచ్ వెంగప్ప నాయుడు తదితర మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

# ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ

## మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు ..

**ఉదయగిరి(కొండాపురం) డిసెంబర్ 1:**
ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.అనంతరం పెన్షన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు లబ్ధిదారులకు అందజేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన స్పౌస్ పింఛన్లు అదే విధంగా వితంతు, వికలాంగ, వృద్ధాప్య తదితర అన్ని రకాల పెన్షన్లను లబ్ధిదారులకు అందించి, ప్రభుత్వం అందించే సహాయాన్ని నేరుగా ప్రజల దాకా తీసుకువెళ్లే విధానాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పింఛన్ మొత్తాన్ని పెంచి ప్రతి లబ్ధిదారుడికి అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే.ఈ నిర్ణయం వేలాది కుటుంబాలకు ఆర్థికంగా గట్టి తోడ్పాటును అందించడమే కాక, ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచింది. ప్రతి పేదవాడికి, అవసరమైన ప్రతి వ్యక్తికి సహాయం అందేలా చూడటం తమ ప్రభుత్వ ధ్యేయమని, సామాజిక న్యాయం సాధనలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి పోలినేని రమేష్, తెలుగు యువత అధ్యక్షుడు దాసరి


పెన్షన్ పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు


పెన్షన్ పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు

అశోక్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు చిమ్మిలి రాంబాబు, మరియు సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


పెన్షన్ పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు


పెన్షన్ పంపిణీ చేస్తున్న సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట మధు మోహన్ రెడ్డి

## జోరు వర్షంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట మధు మోహన్ రెడ్డి**

**ఉదయగిరి, డిసెంబర్ 1:**
లిదిత్వా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట మధు మోహన్ రెడ్డి కోరారు. అనంతరం జోరు వర్షం సైతం లెక్కచేయకుండా పెన్షన్ లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనలతో ప్రజల సేవలోఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తో కలసి బూత్ ఇన్చార్జిలు మారుబోయిన నారాయణ,ఏగూరి రఘు,ఒంగోలు మదన్, ఒంగోలు మాల్యాద్రి, భీమవరపు తిరుపతయ్య, తెదేపా నాయకులు జలదంకి పంచాయితీ లోని 14 వార్డుల్లో పర్యటించి పెన్షన్ పంపిణీ చేశారు. జలదంకి మండల అభివృద్ధి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కే సాధ్యమని,వృద్ధులకు మహిళలకు వితంతువులకు వికలాంగులను వివిధ కళాకారులను గుర్తించి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా నాలుగు వేల, 6000 రూపాయలు,15000 రూపాయలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.


మాగుంటకు నివాళులర్పిస్తున్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చంచల బాబు యాదవ్.

## ఘనంగా మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి వేడుకలు

**జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చంచల బాబు యాదవ్..**

**ఉదయగిరి, డిసెంబర్ 1:**
ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ సోమవారం నాడు దివంగత ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు కీర్తిశేషులు మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి వేడుకలు నెల్లూరు పట్టణంలోని %వా%2 కాంప్లెక్స్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జెడ్పీ మాజీ చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల బాబు యాదవ్ పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాగుంట సుబ్బరామిరెడ్డి మెట్ట ప్రాంత ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేశారని అన్నారు. ఆయన బాటలో నేడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తన అన్నగారు ఆశయాలను ముందుకు తీసుకెళుతూ ఒంగోలు ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు ప్రమిద శ్రీనివాసులు మాగుంట అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మినీ టెంపో ద్విచక్ర వాహనం ఢీ

**ఒకరికి తీవ్ర గాయాలు**

**రామకుప్పం, డిసెంబర్ 1:**
మండల పరిధిలోని రామాపురం తాండ ప్రధాన రోడ్డులో మినీ టెంపో ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు ఆయన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం తాండ గ్రామానికి చెందిన గోవింద నాయక్ (36) గ్రామం నుంచి 89 పెద్దూరు వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న మినీ టెంపో ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో గోవింద నాయక్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కుప్పం పి ఈ ఎస్ ఆసుపత్రికి తరలించారు. రామాపురం తండా నుంచి పెద్దూరు రోడ్డు వరకు ఇరువైపులా ముల్లకంపలు ఉన్నందున వాహనాలు తరచూ ఢీకొంటున్నాయని తెలిపారు. పలుసార్లు ఉన్నతాధికారులకు ఉనికి పత్రం అందజేసిన ఫలితం లేకపోయిందని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి రోడ్డుకు ఇరువైపులా ముళ్లపదలను తొలగించాలని కోరారు


తీవ్ర గాయాలైన గోవింద నాయక్



డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## డ్రైనేజీ పనుల పరిశీలన

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి..

**తాడిపత్రి, డిసెంబర్ 1:**
తాడిపత్రి పట్టణంలోని 36వ వార్డులో నిర్వహిస్తున్న డ్రైనేజీ పనులను శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం పరిశీలించారు. పట్టణంలోని శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహం సమీపంలో 18 లక్షల వ్యయంతో జరుగుతున్న డ్రైనేజి పనులను పరిశీలించి కాంట్రాక్టర్ కి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శివరామకృష్ణ, టీడీపీ కౌన్సిలర్లు, టీడీపీ జనసేన, బీజేపీ కూటమి నాయకులు, జేసీ అభిమానులు పాల్గొన్నారు.

## నారాయణ రెడ్డిని రామర్శించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రి, డిసెంబర్ 1:**
మండల పరిధిలోని తలారిచెరువు గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నారాయణ రెడ్డిని సోమవారం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శించారు. తలారి చెరువు గ్రామంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్ రెడ్డి బాబాయ్, సంజీవ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై హాస్పిటల్‌లో చికిత్స పొందిన అనంతరం వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకన్నారు.



నారాయణ రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## 4న శ్రీ దత్త జయంతి

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 1:**
త్రిమూర్తి స్వరూపుడు శ్రీ దత్తాత్రేయ జయంతిని నాలుగవ తేదీ పలు బాబా మందిరాలలో దత్త మందిరాలలో నిర్వహిస్తున్నారు. శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో నాలుగవ తేదీ దత్త జయంతి, సత్యనారాయణ స్వామి వ్రతాలను సామూహికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగడ హారతి నుండి మధ్యాహ్నం వరకు విశేష పూజలను వ్రతాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక జంటలో పాల్గొని శ్రీ దత్త కృపకు పాత్రులు కావాలన్నారు



ఫించన్ అందజేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికమీషనర్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ

## పించన్ల పంపిణీలో ప్రథమ స్థానంలో నిలిచిన తాడిపత్రి మునిసిపాలిటీ

**తాడిపత్రి, డిసెంబర్ 1:**
పించన్ల పంపిణీలో తాడిపత్రి మునిసిపాలిటీ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని సోమవారం మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ పేర్కొన్నారు. ఈసందర్భంగా కమీషనర్ సబ్బి శివరామకృష్ణ మాట్లాడుతూ యన్.టి.ఆర్ భరోసా పించన్ల పంపిణిలో భాగంగా ఈ రోజు ఉదయమే తాడిపత్రి మున్సిపాలిటీ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానములో నిలిచిందన్నారు. సాయంత్రం 6.00 గంటలకు 97.57 శాతం రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని, భగత్ సింగ్ నగర్ నందు బెడ్ రెడీన్ దారులకు, వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేశారన్నారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మునిసిపల్ కమీషనర్ శివరామకృష్ణని, పెన్షన్ పంపిణీ దారులను, మునిసిపల్ సిబ్బందిని అభినందించినారని తెలిపారు.

# లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

### భర్త చనిపోయిన నెలరోజులకే భార్యకు పింఛన్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం..

**కనేకల్, డిసెంబర్ 1:**
కూటమి ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీన ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం సోమవారం టిడిపి నాయకులు దిగ్విజయంగా పంపిణీ చేశారు. రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం అద్భుతంగా విజయవంతమైందన్నారు. మండల పరిధిలోని హానకన హాల్ గ్రామంలో బోయ రమేష్ నవంబర్ ఒకటవ తేదీన పెన్షన్ తీసుకుని అదే రోజు బీపీ కంట్రోల్ కాక హార్ట్ స్ట్రోక్ కు గురి అయ్యి చనిపోయాడు. డిసెంబరు ఒకటో తేదీన రమేష్ భార్య బోయ గంగమ్మకు వితంతు పెన్షన్ కింద నెలరోజుల లోపే కూటమి ప్రభుత్వం పెన్షన్ అందించడంలో కృషి చేసిందని ఇది మంచి ప్రభుత్వమని రూరల్ బ్యాంక్ అధ్యక్షుడు నాగార్జున తెలిపారు. అదేవిధంగా పంచాయతీ పరిధిలోని అనేకల్ క్రాస్ లో ఆంధ్రప్రదేశ్ సగర ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్



హానకన హాల్ లో భర్త బోయ రమేష్ చనిపోయిన నెలకి భార్యకు పెన్షన్ అందిస్తున్న రూరల్ బ్యాంక్ అధ్యక్షుడు నాగార్జున



కనేకల్ క్రాస్ లో ఎన్టీఆర్ పెన్షన్లను అందిస్తున్న ఉప్పర సంఘం డైరెక్టర్ ఆనంద్ రాజ్

ఆనంద్ రాజ్, మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ వన్నారెడ్డి ఎన్టీఆర్ పెన్షన్లను పంపిణీ చేశారు. ప్రతి అవ్వతాతలకు పెన్షన్ ప్రతి నెల ఒకటో తేదీన అందించాలని ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్రానికి అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్న నిరుపేదలకు, పెన్షన్ అర్హులకు పింఛన్లు అందించడంలో ప్రభుత్వం ముందుండి కచ్చితంగా ఒకటవ తేదీన, ఆ రోజు సెలవు దినం ఉంటే 31వ తేదీనే ఒకరోజు ముందుగా పెన్షన్లను పంపిణీ చేస్తుందన్నారు. పెన్షన్లను అందించటానికి వెళ్ళినప్పుడు ప్రతి అవ్వ, తాత, విడోలు కళ్ళల్లో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. పెన్షన్ తీసుకున్న లబ్ధి దారులు కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న పెన్షన్ విధానం ఎంతో అద్భుతంగా ఉందని చంద్రబాబు నాయుడు చాలా సంతోషంగా ఉండాలని ఆశీర్వాదాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ పెన్షన్ డబ్బులతో ప్రతి ఇంటిలో అవ్వ తాతలకు గౌరవం పెరిగిందని ఈ డబ్బు ద్వారా నెలవారి ఖర్చుల కింద మందులకు, వైద్యానికి ఈ ఉపయోగిస్తున్నామని వారు అన్నారు. ఇలాంటి అద్భుతమైన ప్రభుత్వం మరలా మరలా రావాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ లాలెప్ప, చాంద్ బాషా, రమేష్, చంద్రశేఖర్ గుప్తా,హరికుమార్, బూత్ ఇంచార్జ్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలను ప్రైవేటీకరణ చేస్తే సహించం

**కనేకల్ డిసెంబర్ 1 :**
ప్రభుత్వ వైద్యశాలలను ప్రైవేటీకరణ చేస్తే సహించబోమని వైఎస్ఆర్సిపి రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి అన్నారు. స్థానిక శ్రీ చిక్కనేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ లో సోమవారం చేపట్టిన రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నించడం తగదన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు ప్రైవేటీకరణ చేయడం వలన నిరుపేద మధ్య తరగతి విద్యార్థులకు వైద్యం చదువు అందరిని ద్రాక్షగా తయారవుతుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ వైద్యశాలలను కట్టబెట్టి కోట్లు దన్నుకోవాలని దృద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనిస్తున్నారని త్వరలో ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. ప్రభుత్వం మూడు సిలిండర్లు పేరుతో సక్రమంగా లబ్ధిదారులకు డబ్బులు చెల్లించడం లేదని, అదేవిధంగా ఉచిత బస్సు పేరుతో అంతర్రాష్ట్ర సర్వీసుల నేపథ్యంతో కర్ణాటకకు వెళ్లి ప్రయాణికులకు



కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

ఫుల్ చార్జి లు వసూలు చేస్తున్నారన్నారు. అలాంటప్పుడు ఉచిత బస్సు పథకం దేనికన్నారు. పెన్షన్లు సైతం అనేకం తొలగించి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేసిందన్నారు. 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని నమ్మబలికించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న అ ఊసే ఎత్తడం లేదన్నారు. ఫీజు రీఎంబర్స్మెంట్ పేరుతో విద్యార్థులను మోసం చేసిందన్నారు. ఇచ్చిన ఆరు పథకాలను సూపర్ సిక్స్ పేరుతో సూపర్ సక్సెస్ అయ్యాయని వేదికలు పెట్టి మరియు ప్రచారం చేసుకుంటున్నారని వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నవరత్నాలను కచ్చితంగా అందించిందనన్నారు. అనేక ప్రాంతాల్లో ప్రభుత్వం వచ్చినప్పటి నుండి వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై టిడిపి నాయకులు దాడులకు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరు రాజు గోపాల్ రెడ్డి జెడ్పిటిసి పద్మావతి, మాజీ రూరల్ బ్యాంక్ అధ్యక్షుడు మరెంపల్లి మరెన్న వైఎస్ఆర్సిపి కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, మాజీ కన్వీనర్ ఆలూరి చిక్కన్న బద్రి నారాయణ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు న్యాయం చేయండి

### ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి పత్రం..

**యాడికి, డిసెంబర్ 1:**
యాడికి మండలంలో నిరుపేదలలకు భూమి ఇంటి స్థలాలు లేని వారికి గుర్తించి మంజూరు చేయాలని అలాగే యాడికి పంచాయతీ కార్యాలయంలో పరిశుద్ధ కార్మికులకు మూడు నెలల నుండి జీతాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే జీతాలు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ బాలు ఆధ్వర్యంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి లకు ఎంపీటీవో వీర రాజులకు వినతి పత్రం అందించారు. అందులో వారు వివరిస్తూ యాడికి మండల వ్యాప్తంగా ఉన్న భూమి లేని నిరుపేద ఎస్సీలకు ప్రభుత్వ లేదా మిగులు భూములను మంజూరు చేయవలసిందిగా కోరారు. మండల వ్యాప్తంగా ఉన్న అర్హులైన నిరుపేదలకు గుర్తించి ఇల్లు లేని వారికి ఇల్లు స్థలం లేని వారికి స్థలము ఇవ్వాల్సిందిగా కోరడమైనది.
మండల వ్యాప్తంగా ఉన్న ఎస్సీ కాలనీలలో డ్రైనేజీ సమస్య వీధిలైట్ల సమస్య



ఎంపీడీవో వీర రాజులకు వినతి పత్రం అందిస్తున్న ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు బాలు ఎమ్మార్పీఎస్ నాయకులు



తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు బాలు , నాయకులు

తాగునీరు సమస్యపరిష్కరించవలసిందిగా కోరారు. యాడికి గ్రామపంచాయతీ గత 5 నెలలుగా ఈవో లేక ఈ ఓఆర్డి ని ఇంచార్జి నియమించారు పని ఒత్తిళ్ల వల్ల ఈ ఓఆర్డి యాడికి గ్రామ పంచాయతీకి పరిమితమవుతున్నారు కావున వెంటనే యాడికి గ్రామపంచాయతీకి శాశ్వత ఈవో నియమించవలసిందిగా కోరారు. అలాగే యాడికి పంచాయితీ పరిశుద్ధ కార్మికులకు గత మూడు నెలల నుండి వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారని త్వరలో జరగబోయే క్రిస్మస్ పండుగ సంక్రాంతి పండుగలకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని అధికారులు స్పందించి వెంటనే వారికి వేతనాలు మంజూరు చేసి పండగ జరుపుకునేటట్టు చూడాలన్నారు. పై సమస్యలన్నీ పరిగణలోకి తీసుకొని వెంటనే పరిష్కరించవలసిందిగా తమరి ద్వారా కలెక్టర్‌ని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు, మండల ఉపాధ్యక్షుడు నల్లప్ప. అధికార ప్రతినిధి చిరంజీవి. ప్రధాన కార్యదర్శి జానకి రాముడు, శివ, రవి. దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గంలో స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి,

## నిబంధనలు పాటించని స్కూల్ బస్సులు సీజ్

### స్కూ బస్సుల తనిఖీ.. మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథరెడ్డి...

**బెళుగుప్ప/రాయదుర్గం డిసెంబర్ 1:**
ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్కూల్ బస్సుల్లో భద్రత నియమాలు పాటించని బస్సులను తనిఖీ చేసి సీజ్ చేస్తామని రాయదుర్గం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయదుర్గం మోటార్ వెహికల్ పరిధిలోని స్కూల్ బస్సుల తనిఖీ మూడవరోజు కొనసాగింది. ఈ సందర్భంగా మహెూటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలకు విద్యార్థులను తీసుకుని వెళ్లే బస్సుల్లో యాజమాన్యాలు తప్పకుండా భద్రతాచార్యులు పాటించాలన్నారు. ముఖ్యంగా స్కూల్ బస్సుల్లో బస్సు రికార్డులు సక్రమంగా ఉండాలన్నారు. అనంతరం వివిధ ప్రాంతాల స్కూల్ బస్సులను పరిశీలిస్తూ ఫైర్ సేఫ్టీ సామాగ్రి, ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ లను, బస్సు రికార్డులను నేరుగా వెళ్లి తనిఖీ చేశారు. ప్రభుత్వము ఈ నెల 4 వ తేదీ వరకు స్కూల్ బస్సులను తనిఖీ చేయాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. తర్వాత తనిఖీ చేయని స్కూల్ బస్సుల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని ఎంవిఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. స్కూల్ బస్సుల తనిఖీలో సిబ్బంది పాల్గొన్నారు..



రాయదుర్గంలో స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి, సిబ్బంది.




ఎయిడ్స్ నిర్మూలన సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ

**యాడికి. డిసెంబర్ 1 :**
యాడికి మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్య అధికారులు సిబ్బంది ఎయిడ్స్ డే సందర్భంగా హెచ్ఐవి నిర్మూలలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు అవగాహన కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు.జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ అండ్ టీ బి కంట్రోల్ జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి గారి ఆదేశాల మేరకు సోమవారం డిసెంబరు ఒకటో తేదీ ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి సూచనల మేరకు డిపిఎమ్ఓ రామచంద్ర గారి ఆధ్వర్యంలో యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిచే ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నందు ప్రజలకు ఎయిడ్స్ గురించి అవగాహన కలిగిస్తూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పై అవగాహన కలుగుతూ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసర పరిశుభ్రత మరియు ఎయిడ్స్ అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో డిపిఎంఓ రామచంద్ర తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు సి హెచ్ ఓ జుబేదా. మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్. హెల్త్ అసిస్టెంట్. ఫిమేల్ ఎమ్ ఎల్ హెచ్ పి లు ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కణేకల్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం

## అయ్యప్ప స్వామి ఆలయంలో 41 రోజుల నిత్యాన్నదాన కార్యక్రమం

**కనేకల్లు, డిసెంబర్ 1 :**
కనేకల్లు మండల కేంద్రంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా డిసెంబర్ ఒకటవ తేదీన శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆలయ అధ్యక్షులు నాగభూషణం, సుబ్రమణ్యం ఆధ్వర్యంలో అన్నదానం ప్రారంభించినట్లు అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే గంగపూజ పంచామృతాభిషేకం మంత్రపుష్పం తదితల పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదానం నిర్వహించినట్లు వారు తెలిపారు. 10116 చందా రూపంలో శాశ్వత చెందాలు ఇచ్చిన ఈరోజు దాతలు అవ్వ తిమ్మప్ప,గురుస్వామి నాగప్ప గురుస్వామి నిర్వహించారు. ఇతర జిల్లాల నుండి కనేకలకు వచ్చు ఏ మాల వేసిన దీక్షాపరులైన కనేకల్లు చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు నేటి నుండి 41 రోజులపాటు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అన్నదాని కార్యక్రమంలో ఎవరైనా పాల్గొనవచ్చునన్నారు. ఈ సందర్భంగా వందలాది మంది స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగభూషణం మరియు సుబ్రహ్మణ్యం అన్నదాన సమితి ట్రెజరర్ ఎల్ఐసి ఉపాధ్యక్షులు జయరాం నరసింహులు మల్లికార్జున గోపాల్ శివ మాస్టర్ హెూటల్ శివ సోమశేఖర్ రెడ్డి స్వాములు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో శీర్పి సోమేశ్వర స్వామి ( శివుడు)

ప్రత్యేక అలంకరణలో శ్రీ వీరభద్ర స్వామి



## శీర్పిలో అఖండ మండల భజన

### ప్రత్యేక అలంకరణలో శ్రీ సోమేశ్వర స్వామి, శ్రీ ఆంజనేయస్వామి.. భక్తులకు అన్నప్రసాద వితరణ..

**బెళుగుప్ప, డిసెంబర్ 1:**
బెళుగుప్ప మండలం పరిధిలోని శీర్పి గ్రామంలోని శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం ( శివాలయం), శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలలో గ్రామస్తుల ఆధ్వర్యంలో 41 రోజులపాటు అఖండ మండల భజన దిగ్విజయంగా పూర్తి చేశారు. శివునికి, మహావిష్ణువుకు ప్రీతిమాసమైన కార్తీక మాసం ను పురస్కరించుకొని శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలలో ఆలయ అర్చకులు శంకరయ్య స్వామి, అనంతయ్య స్వామి సహకారంతో ప్రతిరోజు గ్రామస్తుల ఆధ్వర్యంలో పాడిపంటలు బాగా పండి, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేస్తూ అఖండ మండల భజనను చేపట్టారు. సోమవారం నాటికి 41 రోజుల అఖండ మండల భజన పూర్తి కావడంతో శ్రీ సోమేశ్వర స్వామి ( శివుడు), శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ ఆంజనేయస్వామి లకు వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చివరి రోజు భజన కార్యక్రమం నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీ ఆంజనేయ స్వామి



శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో చివరి రోజు అఖండ మండల భజన చేస్తున్న దృశ్యం



తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

# టిడిపిలో చేరికలు

### కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ..

**రోళ్ల, డిసెంబర్ 1 :**
మండల పరిధిలోని ఎం.రాయపురం పంచాయితీ కేంద్రంలో వైసిపి, కాంగ్రెస్, పార్టీకి చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో చిక్కపయ్య, మంజునాథ ,శివన్న ,ఈరన్న , రామన్న, పాత లింగప్ప, వసురమ్మ ,తిమ్మరాజమ్మ ,రత్నమ్మ ,దొడ్డ చితప్ప, పూజారి చిత్తప్ప ,శివన్న ,చిత్తన్న ,హరీష్ ,మంజునాథ, నరసింహప్ప, కరీయన,జంపన్న, నాగేంద్ర,20 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు, వారికి పసుపు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,యువ నాయకులు నారా లోకేష్, ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని పరిశ్రమలు రాష్ట్రానికి పరుగులు పెడుతున్నాయని దానివల్ల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అదేవిధంగా రైతులకు హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు ఇస్తున్నారని, దీంతో తాము తెలుగుదేశం పార్టీ లోకి చేరినట్లు తెలిపారు. సింగిల్ బెడ్ అధ్యక్షులు దాసిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జీకే ఈరన్న,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉగ్రగౌడ్,మండల తెలుగు యువత అధ్యక్షులు హేమంత్,మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్,యువ నాయకులు ఆనంద్, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్,వైఎస్ సర్పంచ్ రాజు నాయకులు గోవిందరాజు పాల్గొన్నారు.

# దొమ్మరాహట్టిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**రోళ్ల, డిసెంబర్ 1 :**
మడకశిర ఎమ్మెల్యే టిటిడి పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు అవ్వ తాతలకు తెల్లవారకముందే దొమ్మరాహట్టి లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ ,శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, బాబు, బూత్ ఇంచార్జ్ హరికృష్ణ, కో బూత్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ పంపిణీ చేస్తున్న యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**రోళ్ల, డిసెంబర్ 1 :**
మడకశిర ఎమ్మెల్యే టిటిడి పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గౌరవనీయులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు అవ్వ తాతలకు తెల్లవారకముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా పెన్షన్ పంపిణీ చేస్తున్న మడకశిర మండల అధ్యక్షులు కల్లుమర్రి నాగరాజు వాయిస్ సర్పంచ్ నరసన్న, అయ్యకట్ట సర్పంచ్ పెద్ద మూర్తి, పంచాయతీ అధ్యక్షులు కదిరి నరసాసింహ, నాయకులు అశ్వత, నరసయ్య పాల్గొన్నారు



పెన్షన్ పంపిణీ చేస్తున్న మడకశిర మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు

# ఘనంగా ఎయిడ్స్ దినోత్సవం

**అమరాపురం, డిసెంబర్ 1 :**
మండల పరిధిలో హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ భార్గవ్ సిబ్బంది, విద్యార్థులు గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం హేమావతి బస్టాండులో మానవహారం చేసుకొని ఎయిడ్స్ మహమ్మారిని సమాజం నుండి పారద్రోలు దామని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారిని ఆదరించాలన్నారు. ఈ వ్యాధి ఎలా సోకుతుందో దాని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భార్గవ్, ఎం. పి. హెచ్. ఈ. ఉమాపతి, ఎం.పీ.హెచ్.ఎస్ ఈశ్వరమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు ఉన్నారు







బస్టాండ్ ప్రాంతంలో మానవహారం ఏర్పాటుచేసిన హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రాథమిక పాఠశాల విద్యారులు. ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# 4న శ్రీ దత్తాత్రేయ జయంతి ఉత్సవం

### ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర స్వామి..

**అమరాపురం, డిసెంబర్ 1:**
మండల పరిధిలోని హేమావతిలో శ్రీ దత్తాత్రేయ ఆశ్రమం. ఈ నెల 4 న. గురువారం బ్రాహ్మిని ముహూర్తంలో రుద్రాభిషేకం , శ్రీ గాయత్రీ దేవికి కుంకుమార్చన, శ్రీ అభయ ఆంజనేయ స్వామికి రుద్రాభిషేకం, మరియు లలిత సహస్ర పారాయణం గురు చరిత్ర పారాయణ, శ్రీ దత్తాత్రేయ స్వామికి పుష్ప అలంకరణ, సాయంకాలం కార్తీక మాసం దీపోత్సవం మరియు కాగడ హారతుల ఉత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర స్వామి తెలిపారు.. మంగళహారతి, తీర్థప్రసాదాలు అందజేయనున్నట్టు వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో దీపోత్సవ కార్యక్రమానికి తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర స్వామి కోరారు.





శ్రీ దత్తాత్రేయుడు శ్రీ గాయత్రీ దేవికి పూజలు నిర్వహిస్తున్న ఆశ్రమ పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వర స్వామి





మాట్లాడుతున్న తెలుగుదేశం అబ్జర్వర్ ఆనంద్ కుమార్, మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి

# తెలుగుదేశం బోలోపేతానికి కృషి

### అబ్జర్వర్ ఆనంద్ కుమార్. .

**అమరాపురం, డిసెంబర్ 1:**
తెలుగుదేశం పార్టీ అధిష్టానం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రమైన అమరాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అబ్జర్వర్ ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతీ ప్రసాద్, మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు,వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్, సీనియర్ నాయకుడు జయకుమార్, ఆధ్వర్యంలో సమావేశం ప్రారంభమైనది. ఈ సమావేశంలో పార్టీ అబ్జర్వర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ఐక్యమత్యంతో ప్రజలతో కలిసి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తనవంతుగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. త్వరలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీలోనూ గెలుపుకు, మెజార్టీ కి పట్టు సాధించాలని ఆయన కోరారు. మండలంలో 52 పోలింగ్ బూతులలో పార్టీ పరిస్థితులపై యూనిట్ కన్వీనర్లు, స్థానిక నాయకులు, బూత్ కన్వీనర్లు కో కన్వీనర్లతో చర్చించారు, సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్, మండలడీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి ఉపాధ్యక్షుడు అను స్టూడియో హనుమంతు, నియోజకవర్గం టి ఎన్ టి యు సి. ఉపాధ్యక్షుడు మహాలింగప్ప తెలుగు యువత నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్, ధనుంజయ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, వలస పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు, వీరప సముద్రం మంజునాథ్, మద్దనకుంట మాజీ సర్పంచ్ శకునప్ప, రవి కుమార్, రఘు, హల్కూర్ మాజీ డీలర్ సీనప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ , సీనియర్ నాయకుడు జయ కుమార్

# ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

### పురావీధులగుండా అవగాహన ర్యాలీ ..

**రొళ్ల, డిసెంబర్ 1 :**
స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలొ ఐసీటీసీ ఫోర్డ్ స్వచ్ఛంధ సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టరు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ దాపసు డి.ఎ.పి.సి.యు దిశా ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రొళ్ల ఐ.సి.టి.సి,ఫోర్డ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో హె.చ్.ఆర్.జి సహకారంతో హెచ్ఐవి ఎయిడ్స్ పై బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవి ఏ విధంగా వస్తుంది పరీక్షలు ఎలా నిర్వహించాలి. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఏఆర్టి మందులు ఎక్కడ అందుబాటులో ఉంటాయి హెచ్ఐవి సోకిన గర్భవతి నుండి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చని అనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిటి ఏటిఎల్ ఓబులేషు,డా.బాల ప్రనిత్ రెడ్డి,డాక్టర్.సాయి కులదీప్,డాక్టర్,శ్రీమతి సుజిత,డాక్టర్,సోయబ్ ఐ.సి.టి.సి కౌన్సిలర్ అంజినప్ప,టీబీ ఎల్.టి శివరాజు,ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి,ఫోర్ సిబ్బంది మూర్తి,మాలింగప్ప రంగలక్ష్మి,గీత,గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ ఆవరణంలో మానవహారంగా ఏర్పడిన దృశ్యం




అవగాహన ర్యాలీ చేపట్టుతున్న ఆరోగ్యసిబ్బంది

# ఇంటింట ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**అమరాపురం, డిసెంబర్ 1:**
మండల పరిధిలో తమడేపల్లి, వీరాపురం, నాగోనపల్లి, బంగారు పాల్యం గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమాల తిప్పేస్వామి ఆదేశాల మేరకు తమడేపల్లి గ్రామంలో నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి హనుమంతరాయ, వీరాపురం గ్రామంలో నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, బంగారు పాల్యం గ్రామంలో డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, నాగోనపల్లిలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కే.ఎస్. సిద్దేశ్వర, హనుమంతరాయ, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారు.



వీరాపురం గ్రామంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప సచివాలయ సిబ్బంది పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం



సాగొనపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేస్తున్న సీనియర్ నాయకులు కే.ఎస్. సిద్దేశ్వర, హనుమంతరాయ సచివాలయ సిబ్బంది.





బంగారుపాళ్యం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్న మండల డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి సచివాలయ సిబ్బంది. తమ్మదేపల్లిలో పింఛన్ల పంపిణీ చేస్తున్న నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి హనుమంతరాయ

# టీడీపీలో చేరిన వారు కాంగ్రెస్ నాయకులు

### చెరువును ఆక్రమించుకోవడం తగదు.
### మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి..

**రొళ్ల, డిసెంబర్ 1 :**
ఎం. రాయపురం పంచాయతీ నుంచి సోమవారం తెలుగుదేశం పార్టీ లోకి చేరిన నాయకులు వైకాపా నాయకులు కాదని వారంతా కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులేనని మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన సోషల్ మీడియా వేదికగా మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చి గద్దె నెక్కి ప్రభుత్వం డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందని పేర్కొన్నారు. చెరువు ను ఆక్రమించారాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక చెరువు ను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకొంటామని తెలిపారు. ఇటీవల తమ పార్టీ కి చెందిన ఎంపీటీసీ ని పార్టీ లోకి చేర్పించుకోవడానికి టీడీపీ నాయకులు ప్రయత్నించారాని అది కూడా తమ పార్టీ కి చెందిన నాయకులు తమ పార్టీ ఎంపీటీసీ లను తెలుగుదేశం పార్టీ లోకి చేర్పించడానికి ప్రయాత్నించరన్నారు. రానున్న రోజుల్లో జగన్. 2 పాలిటిక్స్ చూస్తారని తెలిపారు.





వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి..

**రోళ్ల, డిసెంబర్ 1 :**
మండలంలోని మల్లినమడుగు పంచాయతీలోని యూనిట్ ఇంచార్జి బూత్ కన్వీనర్లు, గ్రామకమిటీ అధ్యక్షుడు ప్రధానకార్యదర్శి, లతో కలిసి హెచ్. టి. హళ్లి, కాలువేపల్లి, జిరిగేపల్లి, మల్లినమడుగు గ్రామాల్లో పెన్షన్ లను సోమవారం పంపిణీ చేశారు.కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి. ఎస్. గురుమూర్తి, మండల్ టీడీపీ ఉపాధ్యక్షుడు నారాయణప్ప,పంచాయతీ అధ్యక్ష ప్రధానకార్యదర్శి శ్రీరంగప్ప, నాగరాజు, యూనిట్ ఇంచార్జి జగన్నాథ్, బూత్ కన్వీనర్లు %జువీ% నాగరాజు, శ్రీనివాసరెడ్డి, హనుమంతరాయప్ప, నారాయణప్ప, కో కన్వీనర్లు, నాయకులు ఈరన్న, సిద్దప్ప,తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కి వినతిపత్రం అందిస్తున్న వైసీపీ కన్వీనర్ మబ్బు అశోకవర్ధన్ రెడ్డి

# జగన్ కాలనీ పట్టాలపై తహాశీల్దార్‌కి వినతిపత్రం

### వైసీపీ కన్వీనర్ మబ్బు అశోకవర్ధన్ రెడ్డి..

**తనకల్లు, డిసెంబర్ 1:**
తనకల్లు మండల తిరుమలయ్య గారి పల్లి సర్వే నెంబర్ 1795 నందు గత ప్రభుత్వం జగనన్న కాలనీల ద్వారా లబ్ధిదారులను ఎంపికచేసి పట్టాలు మంజూరు చేశారు. అయితే అప్పటి లబ్ధిదారులు గృహ నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నిస్తుండగా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఈ పట్టాలు క్యాన్సిల్ అయ్యాయని గృహాలు నిర్మించడం వీలు కాదని కొంతమంది చెప్పినారన్నారని ఈ విషయం పై మండల తహాశీల్దార్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించారు. పట్టాదారులు జి.భూదేవి , జె.ఈశ్వరమ్మ , జె.వెంకటలక్ష్మి , జి.నాగలక్ష్మికి ఈ పట్టాలు గత ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసింది. అందులో గృహ నిర్మణం చేసేందుకు ప్రయత్నిస్తుండగా కొందరు వ్యక్తులు వచ్చి గ్రామ విఆర్ఏ ద్వారా నిలిపివేయడం జరిగిందని తహాశీల్దార్‌కి విన్నవించి వివరణ కోరగా రెండు రోజులు లోపు సమస్య పరిష్కారానికి విచారణ చేసి తగు న్యాయం చేస్తానని తహాశీల్దార్ హామీఇవ్వ దేశాయి సంజీవరెడ్డి, ఇందుకూరి విశ్వనాథ్ రెడ్డి, పోరెడ్డి హరినాథ్ రెడ్డి.మండ్లిపల్లి మాధవ్ రెడ్డి.ఎంబి నరసింహులు, యశ్వంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ పూల శంకర,నరేంద్ర, సూర్యనారాయణ, మార్పురి ప్రకాష్, హరి, డీలర్ నరసింహులు, ఇక్బాల్, హరినాథ్, చంద్ర, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రొళ్ల కొండలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**రోళ్ల, డిసెంబర్ 1 :**
మండలం లోని రోళ్లకొండ గ్రామంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ రొళ్ల మండల తెదేపా అధ్యక్షుడు జి.కె.ఈరన్న, ఏపీ ఐఐసి డైరెక్టర్ రామకృష్ణ, రొళ్ల గ్రామకమీటి తెదేపా అధ్యక్షుడు నాగేంద్ర,రంగప్ప తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న మండల పార్టీ అధ్యక్షులు జీకే ఈరన్న

# గృహ నిర్మాణ జియో ట్యాగింగ్ గడువు పెంపు

### జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు ఆర్ కె దుర్గేష్..
### క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు..

**గుడిబండ, డిసెంబర్ 1:**
మండలంలోని నూతనంగా ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద నూతనంగా గృహ నిర్మాణ కోసం ప్రభుత్వం జియో ట్యాగింగ్ చేయించుకొనుటకు ఈనెల 14వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని తెలుగుదేశం పార్టీ జిల్లా వీరశైవ లింగాయత అధ్యక్షుడు ఆర్ కె దుర్గేష్, క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద నూతనంగా గృహ నిర్మాణం కోసం తమ తమ స్థలంలో నవంబర్ 30వ తేదీ లోపు జియో ట్యాగింగ్ చేసుకున్నారని ప్రభుత్వం ప్రకటించిన గడువు ఈనెల 14 వరకు పొడిగించడం జరిగింది అన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఆయా సచివాలయంలో హౌసింగ్ ఇంజనీరింగ్ సిబ్బందిని సంప్రదించి క్యాస్ట్ ఇంకామ్ సర్టిఫికెట్ లు అందజేసి తమ స్థలంలో జియో ట్యాగింగ్ చేయించుకోవాలని వారు కోరారు.





# సంధ్య పాత్రలో తమన్నా



నటి తమన్నా భాటియా వరుసగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విభిన్నమైన పాత్రలతో జోరు మీదున్నారు. ఇటీవల ఓదెలా 2లో శక్తివంతమైన పాత్రతో, అలాగే అజయ్ దేవగన్ నటించిన రైడ్ 2లో ఆకట్టుకునే రోల్‌తో ప్రేక్షకులను మెప్పించిన ఆమెకు ఇప్పుడు మరో బిగ్ ఆఫర్ వచ్చినట్టు చిత్ర పరిశ్రమలో టాక్ నడుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ..వీ. శాంతారాం జీవితకథ ఆధారంగా బయోపిక్ రూపొందించనుండగా, అందులో తమన్నా ఒక ముఖ్య పాత్రలో కనిపించ బోతున్నారు. అందులో ఆమె, శాంతారం భార్య అయిన ప్రముఖ నటి సంధ్య పాత్రను పోషించనున్నట్లు చెప్పుకుంటున్నారు. హిందీ, మరాఠీ సినిమాల్లో సాంధ్య ఓ ప్రముఖ నటి. వీ. శాంతారాం దర్శకత్వంలో ఆమె నటించిన అనేక చిత్రాలు అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. అందువల్ల సాంధ్య పాత్ర ఈ బయోపిక్‌లో అత్యంత ప్రాధాన్యమైనదిగా భావిస్తున్నారు. ఈ బయోపిక్‌కు 'చిత్రపతి వీ. శాంతారాం' అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు సిద్దాంత్ చతుర్వేది వీ. శాంతారాం పాత్రలో నటించనున్నాడు. ఆయన కెరీర్‌లో ఇది భిన్నమైన, ప్రతిష్టాత్మక పాత్ర అవుతుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. ఈ చిత్రాన్ని 'నటసామ్రాట్' సినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు అభిజిత్ దేశ్‌పాండే తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలు, పాత్రల లోతును చూపడంలో ఆయనకు ఉన్న నైపుణ్యం దృష్ట్యా ఈ సినిమా కూడా ప్రత్యేకంగా నిలవొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కథ విన్న వెంటనే తమన్నా ఈ పాత్రపై ఆసక్తి చూపి అంగీకరించినట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా పాత్రలు ఎంపికకి కొత్త ప్రాధాన్యం ఇస్తున్న ఆమెకి, ఈ పాత్ర మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని సమాచారం. వీ. శాంతారాం సినీరంగానికి చేసిన సేవలు, ఆయన వినూత్న ప్రయోగాలు, వ్యక్తిగత జీవితం ఇలా ఎన్నో అంశాలను ఈ బయోపిక్‌లో చూపించనున్నారు. ఈ చిత్రం బాలీవుడ్‌లో మరో ప్రతిష్టాత్మక బయోపిక్‌గా నిలుస్తుందని, అలాగే తమన్నా నటనకు కొత్త మైలురాయి అవుతుందని అభిమానులు, ఫిల్మ్ సర్కిల్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

# అఖండ 2 రిలీజ్‌పై ఉత్కంఠ



డిసెంబర్ 5న భారీ అంచనాల మధ్య విడుదల కానున్న నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2- తాండవం చిత్రంపై ప్రేక్షకుల్లో రోజు రోజుకి ఉత్కంఠ పెరుగుతోంది. బోయపాటి శ్రీను దర్శకత్వం వహించిన తొలి పార్ట్ ఘన విజయంతో రెండో భాగంపై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అయితే సినిమా విడుదలకు కేవలం కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండగా, మూవీ టీమ్ అర్ధరాత్రి సడెన్‌గా ఫుల్ జ్యూక్‌బాక్స్‌ను రిలీజ్ చేసి అభిమానులను సంబరాల్లో ముంచెత్తింది. మొత్తం 9 పవర్‌ఫుల్ అండ్ ఎనర్జిటిక్ ట్రాక్‌లు ఈ ఆల్బమ్‌లో చేర్చారు. విడుదలైన వెంటనే యూట్యూబ్, సోషల్ మీడియాలో ఈ పాటలు ట్రెండ్ అవుతూ, కామెంట్లతో అభిమానులు ముంచెత్తుతున్నారు. తొలి భాగంలా ఈ సారి కూడా మ్యూజిక్ ఆల్బమ్ భక్తిరసంతో పాటు మాస్ వైబ్స్‌ను పంచుతూ ప్రేక్షకులను కనెక్ట్ చేస్తోందనే అభిప్రాయాలు వస్తున్నాయి.

# బలగం వేణు ఎల్లమ్మ... త్వరలో హీరో వెల్లడి



'ఎల్లమ్మ' సినిమా అనౌన్స్ చేసిన రోజు నుంచి ఈ చిత్రాన్ని వరుస ఇబ్బందులు వెంటాడుతున్నాయి. దర్శకుడు వేణు యూడుగంటి రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్ పట్ల భారీ అంచనాలు ఉండగా, రెండేళ్లుగా హీరో ఎవరు అనే విషయంలో మాత్రం గందరగోళం కొనసాగుతోంది. మొదట ఈ సినిమాలో నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్నాడని ప్రకటించిన మేకర్స్, ఫస్ట్‌లుక్ కూడా విడుదల చేశారు. అయితే అనుకోని కారణాల వల్ల నాని ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు.తర్వాత ఈ చిత్రంలో నటించేందుకు శర్వానంద్ ఎంట్రీ ఇచ్చారు. కొంతకాలం తర్వాత ఆయనే తప్పుకున్నారు. అనంతరం నితిన్ హీరోగా ఫిక్స్ అయిపోయారని, షూటింగ్ కూడా త్వరలో ప్రారంభమవుతుందని నితిన్ స్వయంగా ప్రకటించారు.కానీ కొన్ని రోజులకే ఆయనను కూడా ఈ చిత్రం నుంచి తప్పించారని సమాచారం. ఇలా వరుసగా ముగ్గురు హీరోలు మారడంతో 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ భవిష్యత్తుపై ప్రశ్నలు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో చివరకు ఈ చిత్రానికి సంబంధించి నిర్మాత దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. గోవాలో జరుగుతున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ.. ఎల్లమ్మ సినిమాకు హీరో ఇప్పటికే ఫైనల్ అయ్యాడు. త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేస్తాం. అలాగే హీరోయిన్ వివరాలు కూడా డిసెంబర్‌లో వెల్లడిస్తాం. మా బ్యానర్ నుంచి 2026లో ఆరు సినిమాలు రిలీజ్ అవుతాయి. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తాం. ప్రస్తుతం 'రౌడీ జనార్ధన్' షూటింగ్ జరుగుతోంది' అని తెలిపారు. దీంతో 'ఎల్లమ్మ' సినిమాను ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది నిజంగా గుడ్ న్యూస్. ఇన్ని మార్పుల తర్వాత కూడా ప్రాజెక్ట్ నిలిచేలా ఉండటం మేకర్స్ నమ్మకాన్ని చూపిస్తోంది. ఇప్పుడు అందరి చూపు కొత్త హీరో, హీరోయిన్ ఎవరన్న దానిపైనే ఉంది.ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుంది అనే దానిపై కూడా త్వరలోనే క్లారిటీ రానుంది. కొద్ది రోజుల క్రితం బలగం అనే చిత్రంతో బిగ్గెస్ట్ హిట్ కొట్టిన వేణు ఇప్పుడు తన రెండో చిత్రంతో ఎలాంటి విజయం అందుకుంటాడో చూడాలి.



# రాజ్ నిడమోరుతో సమంత పెళ్లి

రూమర్స్‌ను నిజం చేసిన జంట టాలీవుడ్ స్టార్ నటి సమంత గత కొన్ని రోజులుగా నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. అందుకు కారణం రెండో పెళ్లే. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజ్ నిడుమోరుతో సమంత డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొంత కాలంగా తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. త్వరలో వీరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు ఆ రూమర్సే నిజమయ్యాయి. సామ్-రాజ్ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. కోయంబత్తూర్‌లోని ఇషా యోగా సెంటర్లో గల లింగ భైరవి ఆలయంలో వీరి వివాహం జరిగింది. దక్షిణాది సంప్రదాయం ప్రకారం వీరు పెళ్లి చేసుకున్నారు. ఎరుపు రంగు కంచిపట్టు చీరలో సమంత ఎంతో అందంగా రెడీ అయ్యారు. ఉదయం నిశ్చితార్థం, ఆ వెంటనే పెళ్లి కూడా జరిగిపోయింది. ఈ వేడుకకు దగ్గరి బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. ఈ శుభవార్తను సమంత ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ మేరకు పెళ్లి ఫొటోలను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు, అభిమానులు సామ్-రాజ్ జంటకు శుభకాంక్షలు చెబుతున్నారు. పలువురు సెలబ్రిటీలు సైతం శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# స్పిరిట్‌లో నెగిటివ్ షేడ్ రోల్‌లో కాజోల్ ఎంట్రీ

అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి ట్రెండ్ సెట్టింగ్ చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'స్పిరిట్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. వివేక్ ఒబెరాయ్ ప్రధాన ప్రతినాయకుడిగా కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో కీలకమైన నెగటివ్ షేడ్స్ ఉన్న ఓ ముఖ్యమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ కాజోల్‌ను సంప్రదించినట్టు సమాచారం. మొదట ఈ పాత్రను బాలీవుడ్ స్టార్ కరీనా కపూర్ ఖాన్ చేయాల్సి ఉన్నా, కొన్ని కారణాల వల్ల ఆమె 'స్పిరిట్' నుంచి తప్పుకున్నారని టాక్. దాంతో ప్రత్యామ్నాయంగా కాజోల్‌ను తీసుకోవాలని చిత్రబృందం భావించినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. 1992లో 'బెఖుడి' ద్వారా బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన కాజోల్, దక్షిణాది భాషల్లో చాలా అరుదుగానే నటించింది. ధనుష్‌తో నటించిన 'వి ఐ పి 2' లో విలన్ పాత్రలో కనిపించి ఆకట్టుకుంది. ఇప్పుడు 'స్పిరిట్' ద్వారా ఆమెకు టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. త్వరలోనే దీనిపై క్లారిటీ రానుంది. ఇక 'స్పిరిట్' షూటింగ్ ఇప్పటికే హైదరాబాద్‌లో ప్రారంభమైంది. కీలక సన్నివేశాల్లో ప్రభాస్ పాల్గొన్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది. తన కెరీర్‌లో మొదటిసారిగా ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నందున అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. కొత్త లుక్, కొత్త బాడీ లాంగ్వేజ్‌తో ప్రభాస్ కనిపించబోతున్నారని సమాచారం. 'స్పిరిట్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి హాజరవడం పెద్ద చర్చకు దారి తీసింది. దీంతో ఆయన కూడా సినిమాలో ఒక కీలక అతిథి పాత్రలో కనిపించే అవకాశం ఉందని రూమర్స్ వస్తున్నాయి.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.